


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 81 | మంగళవారం 11 - 11 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 81 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 11 TUESDAY NOVEMBER 2025 PAGES : 8 Rs :2-00

## ఢిల్లీలో భారీ పేలుడు....



**ఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీ భారీ పేలుడుతో దద్దరిల్లింది. ఎర్రకోట సమీపంలోని రద్దీ ప్రాంత ంలో సోమవారం సాయంత్రం ఓ కారులో శక్తివంతమైన పేలుడు సంభవించింది. ఈ దుర్ఘటనలో 8 మంది ప్రాణాలు కోల్పోగా, మరో 24 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన నేపథ్యంలో మహారాష్ట్ర రాజధాని ముంబైతో పాటు ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. దేశంలోని పలు నగరాల్లో కేంద్ర హోంశాఖ హై అలర్ట్ ప్రకటించింది. వివరాల్లోకి వెళితే.. చాందినీ చౌక్ మెట్రో స్టేషన్ సమీపంలో ఈ పేలుడు జరిగినట్లు డిప్యూటీ చీఫ్ ఫైర్ ఆఫీసర్ ఏకే మాలిక్ తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే సుమారు 20 ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. రాత్రి 7:29 గంటల సమయానికి మంటలను అదుపులోకి తెచ్చినట్లు ఆయన వెల్లడించారు. పేలుడు తీవ్రతకు సమీపంలోని మూడు, నాలుగు వాహనాలు కూడా ధ్వంసమయ్యాయి .క్షతగాత్రులను హుటాహుటిన సమీపంలోని లోక్‌నాయక్ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే 8 మంది మరణించి నట్లు వైద్యులు నిర్ధారించారు. పేలుడు చాలా పెద్ద శబ్దంతో సంభవించిందని, భారీ అగ్నిగోళం ఎగిసిపడినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. ఘటనా స్థలంలోని దృశ్యాలు పేలుడు తీవ్రతను తెలియజేస్తున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే ఉగ్రవాద నిరోధక దళం (యాంటీ-టెర్రర్ స్క్వాడ్), ఢిల్లీ పోలీస్ స్పెషల్ సెల్ బృందాలు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించాయి.


పర్యాటకులు ఎక్కువగా ఉండే ఈ ప్రాంతాన్ని పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకుని విచారణ జరుపుతున్నారు. ఈ ఘటనతో ముంబై, ఉత్తర ప్రదేశ్ అప్రమత్తమయ్యాయి. ముంబైలోని కీలక ప్రాంతాల్లో భద్రతను కట్టుదిట్టం చేసినట్లు భద్రతా వర్గాలు తెలిపాయి. అదేవిధంగా, యూపీలోని అన్ని జిల్లాల్లో హై అలర్ట్ ప్రకటించారు. సున్నితమైన ప్రాంతాల్లో గస్తీ, తనిఖీలను పెంచాలని లక్నో నుంచి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

### అమరావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్...

## సీఎం చంద్రబాబు కీలక సమీక్ష

- శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఈ ప్రాంతం విస్తరణ
- ఆర్ధిక మాస్టర్ ప్లాన్ రూపకల్పనపై అధికారులతో చర్చ
- సమావేశానికి హాజరైన సీఎస్, పలువురు ఉన్నతాధికారులు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌ను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా అమ రావతి-విశాఖ ఎకనామిక్ రీజియన్ అభివృ ద్ధిపై ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టి సారిం చారు. సోమవారం సచివాలయంలో ఆయన ఈ అంశంపై ఉన్నతాధికారులతో ఉన్నతస్థా యి సమీక్షా సమావేశం నిర్వహిం చారు. విశాఖపట్నా న్ని కేంద్రంగా చేసుకుని రాష్ట్రానికి ఒక ప్రధాన గ్రోత్ హబ్ ను ఏర్పాటు చేయ డమే లక్ష్యంగా ఈ సమావేశం జరిగింది. ఈ సమీక్షలో భాగంగా శ్రీకాకుళం నుంచి కోనసీమ వరకు ఉన్న జిల్లాలను కలుపుకొని 'సమగ్ర విశాఖ ఎకనామిక్ రీజియన్'ను ఎలా అభివృద్ధి చేయాలనే దానిపై ప్రధానంగా చర్చించారు. ఈ



ప్రాంతంలోని సహజ వనరు లు, మౌలిక సదుపాయాలను వినియోగిం చుకుంటూ పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా ఆర్థిక ప్రగతికి బాటలు వేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్య సాధన కోసం ఒక పటిష్టమైన 'ఎకనామిక్ మాస్టర్ ప్లాన్' రూపొందించాలని అధికారు లను సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఈ ప్రణాళికలో ఆయా జిల్లాల ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, పెట్టుబడులకు అనువైన వాతావ రణం కల్పించడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరచడం, పర్యావరణ పరి రక్షణతో కూడిన సుస్థిరాభివృద్ధి సాధిం చడం వంటి కీలక అంశాలు ఉండా లని ఆయ న సూచి ంచారు. ఈ కీలక సమావేశంలో ప్రభు త్వ ప్రధాన కార్యదర్శి కె. విజయా నంద్‌తో పాటు ఆర్థిక, పర్యాటక, పారిశ్రామిక, రవాణా, ఐటీ, మున్సిపల్, వ్యవసాయ, ప్రణా ళికా విభా గాలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నా రు. వారు తమ విభాగాల పరంగా చేపట్టా ల్సిన చర్యలపై ముఖ్యమంత్రికి వివరాలు అందించారు.

## మరిన్ని కేసులు... జోగి రమేశ్‌కు బిగుస్తున్న ఉచ్చు



అమరావతి: నకిలీ మద్యం కేసులో అరెస్టయి జైల్లో ఉన్న మాజీ మంత్రి, వైసీపీ నేత జోగి రమేశ్‌కు న్యాయ పరమైన చిక్కులు మరింత పెరిగేలా కనిపిస్తున్నాయి. ఇప్పటికే కేసులో విచారణ ఎదుర్కొంటున్న ఆయనపై మరిన్ని కేసులు నమోదు చేసేందుకు సీఐడీ అధికా రులు రంగం సిద్ధం చేస్తున్న ట్టు సమాచారం. సంచలనం సృష్టించిన అగ్రిగోల్డ్ భూముల అమ్మకాల్లో జరిగిన అవకతవకలతో జోగి రమేశ్‌కు సంబంధం ఉన్నట్లు సీఐడీ గుర్తించినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, ములకలచెరువు, ఇబ్రహీంపట్నంలో వెలుగు చూసిన నకిలీ మద్యం కేసులో జోగి రమేశ్ ప్రస్తుతం నెల్లూరు జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. ఈ కేసులో బెయిల్ కోసం ఆయన ప్రయత్నిస్తున్నప్పటికీ, కోర్టు రిమాండ్ గడువును పొడిగిస్తుండటంతో ఆయనకు నిరాశే ఎదురవుతోంది. ఈ ఇబ్బందులు చాలవన్నట్లు, ఇప్పుడు భూముల వ్యవహారాలు కూడా ఆయన్ను చుట్టుముడుతున్నాయి. అగ్రిగోల్డ్ ఆస్తుల అమ్మకాల్లో అక్రమాలు జరిగాయని, దీనిలో జోగి రమేశ్ పాత్ర ఉందని సీఐడీ అధికారులు భావిస్తున్నారు. దీంతో పాటు, పెడనలో జరిగిన భూముల కొనుగోళ్లు, అమ్మకాలకు సంబంధించి కూడా ఆయనపై సీఐడీకి ఫిర్యాదులు అందినట్లు వార్తలు వస్తున్నాయి. ఈ రెండు వ్యవహారాలపై కూడా కొత్తగా కేసులు నమోదు చేసి దర్యాప్తు చేసేందుకు సీఐడీ అధికారులు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు నకిలీ మద్యం కేసు, మరోవైపు భూముల అవకతవకల ఆరోపణలతో జోగి రమేశ్‌కు కష్టాలు రెట్టింపయ్యాయి. అయితే, ఈ కేసులన్నీ రాజకీయ కక్ష సాధింపులో భాగమేనని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. తమ నేతలను లక్ష్యంగా చేసుకుని ప్రభుత్వం అక్రమ కేసులు బనాయిస్తూ వేధింపులకు గురిచేస్తోందని వారు మండిపడుతున్నారు.

## పిన్నెల్లి సోదరులకు సుప్రీంకోర్టులో నిరాశ



అమరావతి: పల్నాడు జిల్లా గుండ్లపాడు జంట హత్యల కేసులో మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి సుప్రీంకోర్టులో మరోసారి నిరాశ ఎదురైంది. ఈ కేసులో వారు దాఖలు చేసుకున్న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణను సర్వోన్నత న్యాయ స్థానం రెండు వారాలకు వాయిదా వేసింది. ఈరోజు ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం, ఇరుపక్షాల వాదనలను విన్నది. అనంతరం తదుపరి విచారణను రెండు వారాల తర్వాత జరుపుతామని స్పష్టం చేసింది. కాగా, నేటి విచారణలో తమకు కచ్చితంగా బెయిల్ లభిస్తుందని ఆశించిన పిన్నెల్లి సోదరులకు ఈ పరిణామం నిరాశ కలిగించింది. పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించి మే 25న పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో పోలీసులు మొత్తం ఏడుగురిని నిందితులుగా చేర్చారు.

## ధాన్యం కొనుగోలుపై మంత్రి నాదెండ్ల సమీక్ష... గోడౌన్లు సిద్ధం చేయాలని ఆదేశం



అమరావతి: 2025%-%26 ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి ధాన్యం కొనుగోలు, కస్టమ్ మిల్లింగ్ రైస్ (సీఎంఆర్) నిల్వపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. ధాన్యం సేకరణ అనంతరం బియ్యాన్ని నిల్వ చేసేందుకు అవసరమైన గోడౌన్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధికారులను ఆదేశించారు. సోమవారం సచివాలయంలోని తన ఛాంబరులో రైస్ మిల్లర్ల సంఘం ప్రతినిధులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... గత ఏడాది కూటమి ప్రభుత్వం రైతులకు అండగా నిలుస్తూ ధాన్యం కొనుగోళ్లలో చారిత్రాత్మక విజయం సాధించిందని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈ సీజన్‌లో కూడా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖకు 20 లక్షల మెట్రిక్ టన్నులు, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సీఐ)కు 14 లక్షల మెట్రిక్ టన్నుల చొప్పున సీఎంఆర్ బియ్యాన్ని నిల్వ చేసేందుకు గోడౌన్లను సిద్ధం చేయాలని స్పష్టం చేశారు. అనంతరం ధాన్యం మిల్లింగ్, నిల్వ ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేయాలని మంత్రి పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. డ్రైయర్ల సౌకర్యం ఉన్న రైస్ మిల్లులకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. అక్రమాలకు తావులేకుండా ప్రతి గోడౌన్ వద్ద నిరంతర నిఘా కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా, జిల్లాల వారీగా రైస్ మిల్లర్లు 1:2 నిష్పత్తిలో బ్యాంక్ గ్యారంటీలు సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, ఇందుకు సుమారు 35 బ్యాంకులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, కార్యదర్శి సూరిబాబు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. సివిల్ సప్లైస్ మేనేజింగ్ డైరెక్టర్ ఢిల్లీ రావు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

### రసాయన నెయ్యిని శ్రీవారి ప్రసాదంలో

## ఉపయోగించి ఇంకా సమర్ధించుకుంటారా?: వైసీపీపై పట్టాభి ఫైర్

అమరావతి: ధన దాహం, కమీషన్లకు కక్కుర్తిపడి గత వైసీపీ ప్రభుత్వ పెద్దలు అత్యంత పవిత్రమైన శ్రీవారి లడ్డూ ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సంచలన ఆరోపణలు చేశారు. ప్రమాదకర రసాయనాలతో తయారు చేసిన నెయ్యిని స్వామివారి నైవేద్యంలో ఉపయోగించి మహా పాపానికి ఒడిగట్టారని ఆయన తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కల్తీ నెయ్యి కుంభకోణంపై కీలక వివరాలను వెల్లడించారు. వైసీపీ హయాంలో టీటీడీ చైర్మన్లుగా పనిచేసిన జగన్ కుటుంబ సభ్యులు శ్రీవారి సొమ్మును దోచుకోవడమే కాకుండా, ప్రసాదాన్ని కల్తీ చేసి తిరుమల పవిత్రతను దెబ్బతీశారని పట్టాభి విమర్శించారు. ఈ కల్తీ నెయ్యి వ్యవహారంపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో సీబీఐ ఆధ్వర్యంలో సిట్ విచారణ (క్రైమ్.నెం 470/2024) కొనసాగుతోందని ఆయన గుర్తుచేశారు. ఈ కేసులో ఏ-16గా ఉన్న సుగంధ ఆయిల్ అండ్ కెమికల్స్ సంస్థ యజమాని అజయ్ కుమార్ సుగంధ్ రిమాండ్ రిపోర్టులో విస్తుపోయే వాస్తవాలు బయటపడ్డాయని తెలిపారు.

**రూ.251 కోట్ల భారీ కుంభకోణం**

"భోలే బాబా డెయిరీ సంస్థకు అజయ్ కుమార్ అత్యంత సన్నిహితుడు. 2022-24 మధ్య కాలంలో ఈ సుగంధ కెమికల్స్ సంస్థ.. భోలే బాబా డెయిరీకి రూ.8 కోట్లకు పైగా విలువైన ప్రమాదకర రసాయనాలను సరఫరా చేసింది. ఆ రసాయనాలతో కల్తీ నెయ్యి తయారు చేసి, టీటీడీకి 68.17 లక్షల కిలోలు సరఫరా



చేశారు. తద్వారా ఏకంగా రూ.251 కోట్లు దోచుకున్నారు" అని పట్టాభి వివరించారు. "హర్ష్ ఫ్రెష్ ఫుడ్స్, హర్ష్ డెయిరీ పేర్లతో, పామాయిల్‌తో తప్పుడు బిల్లులు సృష్టించి మోనోగ్లిసరైడ్, అసిటిక్ యాసిడ్ ఎస్టర్‌ల వంటి రసాయనాలతో నెయ్యి తయారు చేశారు. ఇంత దారుణానికి ఒడిగట్టి, తాము పారదర్శకంగా ఉన్నామని సిగ్గులేకుండా ఎలా చెప్పుకుంటున్నారు?" అని ఆయన నిలదీశారు.

**వైవీ సుబ్బారెడ్డిపై తీవ్ర ఆరోపణలు**

ఈ కుంభకోణంలో అప్పటి టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి పాత్రపై పట్టాభి తీవ్ర ఆరోపణలు చేశారు. "2022లో వైవీ సుబ్బారెడ్డి చైర్మన్‌గా ఉన్నప్పుడే నెయ్యిలో పామాయిల్ కలిసిందని నివేదికలు వచ్చాయి. అయినా ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఈ ఏడాది మే నెలలో భోలే బాబా డెయిరీ యజమాని హైదరాబాద్‌లో సుబ్బారెడ్డిని కలిసింది వాస్తవం కాదా? చిన్న అప్పన్నను అడ్డం పెట్టుకుని రాయబేరాలు జరిపింది నిజం కాదా?" అని సూటిగా ప్రశ్నించారు. సుబ్బారెడ్డికి కమీషన్లు ముట్టడం వల్లే కల్తీ నెయ్యి అని తెలిసినా కాంట్రాక్టులు కొనసాగించారని ఆయన ఆరోపించారు. "ఈ కేసులో సుబ్బారెడ్డి పాత్ర లేకపోతే, సిట్ అధికారులు బ్యాంకు ఖాతాలు, లావాదేవీల వివరాలు ఇవ్వమని అడిగినప్పుడు ఆయన కోర్టుకు ఎందుకు వెళ్లారు?" అని పట్టాభి ప్రశ్నించారు.

**టెండర్లలోనూ అక్రమాలు**

ఎన్నికలకు ముందు టెండర్ల ప్రక్రియలోనూ భారీగా అక్రమాలు జరిగాయని పట్టాభి ఆరోపించారు. "భోలే బాబా డెయిరీ డైరెక్టర్లుగా ఉన్న విపిన్ జైన్, పొమిల్ జైన్‌లే 'ఏఆర్ డెయిరీ' పేరుతో మరో సంస్థను నడుపుతున్నారు. , 2024 మార్చి 12న టెండర్లు పిలిచి, మే 8న ఏఆర్ డెయిరీకి అనుగుణంగా నిబంధనలు మార్చారు. మే 15న కేవలం రూ.319కే 10 లక్షల కిలోల నెయ్యి సరఫరా ఆర్డర్‌ను కట్టబెట్టారు. ఒక్క లీటరు కూడా కొనుగోలు చేయకుండానే ప్రమాదకర రసాయనాలతో చేసిన నెయ్యికి టెండర్ ఖరారు చేసింది వైసీపీ పెద్దలే" అని దుయ్యబట్టారు. కల్తీ నెయ్యిని తయారు చేసింది భోలే బాబా డైరెక్టర్లు అయితే, ఈ వ్యవహారం మొత్తం తెలిసి కూడా కమీషన్ల కోసం తెర వెనుక నడిపించింది వైసీపీ పెద్దలేనని ప్రజలు వాస్తవాలు తెలుసుకోవాలని పట్టాభి పిలుపునిచ్చారు. ఈ కల్తీ వార్త తెలిసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది మంది భక్తులు తీవ్రంగా బాధపడ్డారని, వారి మనోభావాలను దెబ్బతీసిన ఈ మహా పాపాన్ని ఎవరూ క్షమించరని ఆయన అన్నారు.

# మొంథా తుఫాను ప్రభావం పరిశీలన ... పంట నష్టాలపై కలెక్టర్ సూచనలు



రాయల్ జర్నలిజం (చీరాల), నవంబర్ 10: మొంథా తుఫాను ప్రభావంతో బాపట్ల జిల్లాలో దెబ్బతిన్న పంట పొలాలు, కాలువలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. తుఫాను కారణంగా పలు మండలాల్లో వ్యవసాయ పంటలు, నీటి వనరులు తీవ్ర నష్టం చవిచూశాయని ఆయన వెల్లడించారు. కలెక్టర్ కారంచేడు మండలంలోని పలు గ్రామాలను సందర్శించారు. మొదట కారంచేడు గ్రామంలో తుఫాను ప్రభావంతో నాశనమైన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం కొమ్మూరు కాలువకు గండి పడిన ప్రాంతం, స్వర్ణ గ్రామంలోని స్వర్ణ కాలువ పొంగి కొమ్మూరు కెనాల్లో కలిసిన ప్రాంతం, అలాగే కప్పల వాగు, పర్చూరు వాగులకు గండ్లు పడిన ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొంథా తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో పంట నష్టాల అంచనా వేయడంలో పారదర్శకత పాటించాలి. రైతుల నష్టాలను సమగ్రంగా లెక్కించాలని అధికారులకు సూచించారు. కేంద్ర బృందం మంగళవారం జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో, రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని, పర్యటన సాఫీగా సాగేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్.సి. వెంకటరత్నం, డ్రైనేజీ ఈ.ఈ మురళీకృష్ణ, కారంచేడు తాహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో, ఇరిగేషన్, డ్రైనేజీ శాఖ డి.ఈలు, ఏఈలు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# బాపట్లలో సినిమా శంఖారావం!

## సూర్యలంకను 'ఆంధ్రాగోవ'గా తెరపై చూపించబోతున్న దర్శకుడు దిలీప్ రాజా



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 10 : సినీ ప్రపంచం దృష్టి ఇప్పుడు బాపట్లపై కేంద్రీకృతమైంది. సూర్యలంక సముద్రతీరాన్ని 'ఆంధ్రాగోవ'గా మార్చే సరికొత్త ప్రయత్నం ప్రారంభమైంది. ప్రముఖ సినీదర్శకుడు దిలీప్ రాజా దర్శకత్వంలో కొత్త తెలుగు సినిమా బాపట్లలో చిత్రీకరణ ప్రారంభమవుతోంది. సోమవారం దర్శకుడు దిలీప్ రాజా, నిర్మాత పవన్ కుమార్ లు బాపట్ల పట్టణం, సూర్యలంక బీచ్, మరియు పరిసర ప్రాంతాల్లో లొకేషన్లను పరిశీలించారు. ఈ సందర్భంగా దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ సూర్యలంక సముద్రతీరంలోని అందాలు మాయచేసేలా ఉన్నాయి. ఈ తీరాన్ని ఆంధ్రప్రదేశ్ గర్వంగా చూపించబోత ున్నామని ప్రేక్షకులు దాన్ని నిజంగా 'ఆంధ్రాగోవ'గా ఆస్వాదిస్తారు" అన్నారు. "ఆంధ్రప్రదేశ్‌లో చిత్రీకరణకు అద్భుతమైన ప్రదేశాలు ఉన్నాయని, వీటిని పెద్ద ఎత్తున ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని, మా సినిమా ఆ దిశగా ఒక మంచి ఆరంభం అవుతుంది" అని దిలీప్ రాజా వెల్లడించారు. నిర్మాత పవన్ కుమార్ మాట్లాడుతూ సినిమా మొత్తం ఆంధ్రప్రదేశ్‌లోనే చిత్రీకరిం చబోతున్నాం. పాటల నుండి క్లైమాక్స్ వరకు ఇక్కడి అందాలను ప్రేక్షకులు చూడగలుగుతారు. త్వరలోనే నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను అధికారికంగా ప్రకటిస్తాం" అని తెలిపారు. ఈ లొకేషన్ పర్యటనలో నటుడు మిలటరీ ప్రసాద్ కూడా పాల్గొన్నారు. బాపట్ల ప్రాంతంలో సినిమా షూటింగ్ జరుగుతుండటంతో స్థానికులు ఉత్సాహం వ్యక్తం చేస్తున్నారు. సూర్యలంక బీచ్ వద్ద సినిమా యూనిట్ రాకతో ఆ ప్రాంతం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

# పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలి ... కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్




రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 10 : ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని జిల్లా కలెక్టర్ డా.వి.వినోద్ కుమార్ అధికారులు మరియు శాఖాధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా గృహ నివేదన వ్యవస్థ (పి.జి.పి.ఆర్.ఎస్) కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను వినతిపత్రాల రూపంలో సమర్పించారు. ప్రజల వినతులను పరిశీలించి, కొన్నింటిని లోనే పరిష్కరించగా, కొన్ని అర్జీలను సంబంధిత శాఖాధికారులకు పంపించి తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 218 అర్జీలు నమోదయ్యాయని ఆయన తెలిపారు. ప్రతి అర్జీని చిత్తశుద్ధితో, పారదర్శకంగా పరిష్కరించడం ప్రతి అధికారుడి బాధ్యత. మొదటి సారి వచ్చిన ఫిర్యాదును సీరియస్‌గా తీసుకుని పరిష్కరించాలి. ప్రజలు రెండోసారి అర్జీ ఇవ్వాల్సిన అవసరం రాకుండా చర్యలు తీసుకోవాలి" అని కలెక్టర్ పేర్కొన్నారు. ఆధార్ అనుసంధానంతో పింక్ స్లిప్ వ్యవస్థను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ఇది అర్జీదారుల పూర్వ ఫిర్యాదులు, పరిష్కారం వివరాలు, స్థితి వంటి వివరాలను తక్షణంగా అందిస్తుంది. అధికారులు ఈ సమాచారాన్ని ఉపయోగించి వేగంగా స్పందించాలి అని సూచించారు. ఒక విశ్రాంత ఉద్యోగి కె.వెంకట ప్రసాద్ పీజీఆర్ఎస్‌లో ఎనిమిది అర్జీలు సమర్పించడాన్ని ప్రస్తావిస్తూ, ఇది వ్యవస్థలో సమర్థత లోపాన్ని సూచిస్తుంది. అధికారులు ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి" అని కలెక్టర్ హెచ్చరించారు. మొంథా తుపాను ప్రభావిత మత్స్యకారులు, చేనేత కార్మికులు సహా నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన పరిహారం మరియు నిత్యావసర సరుకులను తక్షణం పంపిణీ చేయాలని ఆయన ఆదేశించారు. ఇంకా ఇవ్వలేదన్న ఫిర్యాదులు రావడం అసహ్యకరం. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా వ్యవహరించాలి అని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వికలాంగులు సులభంగా చేరుకునేలా ర్యాంపులు, రైలింగులు ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట లిఫ్ట్ సదుపాయం కల్పించాలంటూ కలెక్టర్ సూచించారు. ఈ అంశంపై సంబంధిత శాఖలు నివేదిక సమర్పించాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ భావన, డీఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డీఓ గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.






# డ్రోన్ కంటికి చిక్కిన పేకాట స్థావరం

## పేకాట, కోడిపందాలు, ఇతర అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోము



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 10 : పేకాట, కోడిపందాలు, ఇతర అసాంఘిక చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ హెచ్చరించారు. చీరాల మండలం నక్కలవారి పాలెం గ్రామంలోని తోటల్లో గుట్టుచప్పుడు కాకుండా జరుగుతున్న పేకాట శిబిరాన్ని సోమవారం చీరాల రూరల్ పోలీసులు డ్రోన్ ద్వారా గుర్తించారు. వేగంగా ఆ ప్రదేశానికి చేరుకొని పేకాట ఆడుతున్న వారిని అదుపులోకి తీసుకుని, రూ.1,69,940/- నగదును మరియు 14 మొబైల్ ఫోన్లను సీజ్ చేశారు. వివరాల్లోకి వెళితే, జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఆదేశాల మేరకు ప్రతిరోజూ జిల్లా పోలీస్ అధికారులు తమ పరిధిలోని అనుమానిత ప్రదేశాల్లో, బహిరంగ ప్రదేశాలలో, శిధిలావస్థ/నిరుపయోగంగా భవనాల వద్ద, జాతీయ రహదారుల పై పలు ఇతర ప్రదేశాలలో డ్రోన్ లను ఎగర వేసి ఆ ప్రదేశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తుంటారు. దానిలో భాగంగా సోమవారం చీరాల రూరల్ ఎస్ఐ ఎ.చంద్రశేఖర్ తన సిబ్బందితో నక్కలవారి పాలెం గ్రామం వెలుపల అనుమానాస్పదంగా ఉన్న తోటల్లో డ్రోన్‌ను ఎగర వేసి పరిశీలించగా, గుబురు చెట్ల మధ్య కొందరు వ్యక్తులు పేకాట ఆడుతూ ఉన్నారని గమనించారు. వెంటనే ఎస్ఐ అప్రమత్తమై తన సిబ్బందితో వేగవంతంగా ఆ ప్రదేశానికి చేరుకొని పేకాట ఆడుతున్న 14 మందిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.1,69,940/- నగదు మరియు 14 మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డ్రోన్‌ను ఉపయోగించి పేకాట స్థావరాన్ని



గుర్తించి, పేకాట ఆడుతున్న వారిని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్న చీరాల రూరల్ ఎస్.ఐ వారి సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. పేకాట, కోడిపందాలు, ఇతర అసాంఘిక చట్టవ్యతిరేక



కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించబోమన్నారు. వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలోని పలు పేకాట స్థావరాలను గుర్తించడం జరిగిందన్నారు. ఆ ప్రదేశాలపై నిఘా ఉంచామన్నారు. బహిరంగ ప్రాంతాలు, అనుమానాస్పద ప్రదేశాల్లో నిరంతరం డ్రోన్ సర్వైలెన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీస్ శాఖ పరంగా అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కట్టడి చేసేందుకు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు కూడా తమ వంతు సహకారం అందించి, ఎక్కడైనా చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిస్తే సంబంధిత పోలీస్ అధికారులకు, లేదా డయల్ 112 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

# పిజిఆర్ఎస్ లో సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్న 62 మంది అర్జీదారులు



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 10 : చట్టపరంగా విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అర్జీదారులకు భరోసా కల్పించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజాసమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల వినతులను ఎస్పీ స్వయంగా స్వీకరించి, వారితో ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వినతులను చట్టపరంగా విచారించి నిర్ణీత గడువులోగా పరిష్కరిస్తామని అర్జీదారులకు భరోసా కల్పించారు. జిల్లా ఎస్పీ జూమ్ ద్వారా జిల్లాలోని పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడారు. వచ్చిన అర్జీదారుల సమస్యలను అడిగి తెలుసుకుని, వారి సమక్షంలోనే సంబంధిత పోలీస్ అధికారులతో వర్చువల్ విధానంలో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్టపరంగా విచారించి నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. భార్యాభర్తలకు సంబంధించిన వివాదాలు వస్తే వీలైనంత వరకు ఇరువురికి కౌన్సెలింగ్ నిర్వహించి వారి మధ్య ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలన్నారు. సఖీ వన్ స్టాప్ సెంటర్ సేవలను సద్వినియోగం చేసుకొని వారి ద్వారా కూడా కౌన్సెలింగ్ నిర్వహించాలని పోలీస్ అధికారులకు తెలిపారు. జిల్లా ఎస్పీ ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ హెూంగార్డు పోస్టులు మరియు ఇతర ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని చెప్పి ముందుగా డబ్బులు తీసుకుని ప్రజలను మోసంచేసే దళారుల మాటలు నమ్మి ఎవరూ



మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగ నియామకాలు పూర్తిగా ప్రక్రియ పూర్తిగా పారదర్శికంగా జరుగుతాయని పేర్కొన్నారు. ఎవరైనా ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు అడిగితే



వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. సోషల్ మీడియా లేదా అనధికారిక ప్రకటనలను నమ్మకూడదని, ప్రజలు జాగ్రత్తగా ఉండి ఇలాంటి మోసగాళ్ల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు. కుటుంబ వివాదాలు, ఉద్యోగాల పేరిట మోసాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, స్థల లాలకు సంబంధించిన వివాదాలు మరియు ఇతర పలు సమస్యల పరిష్కారం కోసం మొత్తం 62 మంది అర్జీలు స్వీకరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ ఇన్‌స్పెక్టర్ యు. శ్రీనివాసరావు, మహిళా ఎస్ఐ రాజ్యలక్ష్మి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, అలాగే వర్చువల్ విధానంలో జిల్లాలోని పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# పసి బాలుడి వైద్య ఖర్చులకు “ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్” ఆర్థిక సహాయం



రాయల్ జర్నలిజం (బాపట్ల) నవంబర్ 10 : జన్మించిన నాలుగు రోజులకే శ్వాసకోస సమస్యతో బాధపడుతున్న పసి బాలుడి చికిత్స కోసం ఆర్థిక సహాయం అందజేశారు అని ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి తెలిపారు. స్థానిక పట్టణంలోని వెంగళ విహార్‌కు చెందిన ఆనంద్ దంపతులకు ఇటీవల బాబు జన్మించాడు. బాలుడు తీవ్రమైన శ్వాసకోస సమస్యతో బాధపడుతుండగా, మెరుగైన చికిత్స కోసం సుమారు ఎనిమిది లక్షల రూపాయల వ్యయం అవుతుందని వైద్యులు తెలిపారు. ఈ నేపథ్యంలో బాలుడి పరిస్థితి గురించి తెలిసిన ఆర్గనైజేషన్ సభ్యులు తక్షణమే స్పందించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా బండ్రెడ్డి గోపి మాట్లాడుతూ “మనసున్న వారెవరైనా ముందుకు వస్తే ఈ పసిబాలుడి ప్రాణరక్షణకు తోడ్పడవచ్చునని, మా సంస్థ తరఫున అందించిన సహాయం చిన్నదైనా, పెద్దమనసుతో మరికొందరు ధాతలు కూడా ముందుకు రావాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కోశాధికారి జోగి సువర్ణ రాజు, భీమా కోటేశ్వరరావు, యశం రాజా రమేష్, బొగ్గవరపు శివ, కరీం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# 40 వృద్ధ జంటలకు సొంత ఖర్చుతో రెండోసారి పెళ్లి చేసిన పూజారి



మన సమాజంలో ప్రేమ, బంధం, ఆప్యాయం క్రమంగా తగ్గిపోతున్న ఈ రోజుల్లో, ఒక గ్రామ పూజారి చేసిన సద్భావనాత్మక కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఖమ్మం జిల్లా రూరల్ మండలం తల్లంపాడు గ్రామంలో ఏకంగా 40 వృద్ధ జంటలు ఒకేసారి రెండోసారి పెళ్లి పీటలెక్కిన అరుదైన ఘట్టం చోటుచేసుకుంది. ఈ కార్యక్రమాన్ని ఎవరో నిర్వహించలేదు... గ్రామంలోని ప్రముఖ పూజారి కాశవజ్జల పురుషోత్తం శాస్త్రి తన సొంత ఖర్చుతో, శ్రద్ధతో, ప్రేమతో స్వయంగా నిర్వహించారు. 45 ఏళ్లుగా గ్రామంలోని శ్రీ రామాలయంలో పూజారిగా సేవలందిస్తున్న పురుషోత్తం శాస్త్రి గారు ఎప్పుడూ “గ్రామం సుఖంగా ఉండాలి, అందరూ ఆరోగ్యంగా ఉండాలి, పాడిపంటలతో ఊరు కళకళలాడాలి” అన్నదే తమ ధ్యేయంగా ఉంచుకున్నారు. గ్రామ ప్రజల పట్ల అపారమైన ప్రేమతో, పెద్దలు సంతోషంగా జీవించాలనే సంకల్పంతో ఆయన ఈ వినూత్న ఆలోచనకు రూపం ఇచ్చారు. కార్తీకమాసం పవిత్రతను దృష్టిలో ఉంచుకుని, కార్తీక పౌర్ణమి రోజు సామూహిక షష్టిపూర్తి మహోత్సవం నిర్వహించాలని నిర్ణయించారు. తన సొంత ఖర్చుతో, తన శ్రమతో, గ్రామ పెద్దల సహకారంతో రామాలయం ప్రాంగణంలో అంగరంగ వైభవంగా ఈ కార్యక్రమం జరిగింది. 65 ఏళ్లు దాటిన 40 మంది వృద్ధ జంటలను ప్రత్యేకంగా ఆహ్వానించి, వారికి కొత్త వస్త్రాలు, పూలదండలు, శాలువాలు సమర్పించారు. ప్రతి జంటకు ప్రత్యేకంగా మంగళసూత్రం, చల్లని హారతులు, సాంప్రదాయ వాయిద్యాల నడుమ రెండోసారి పెళ్లి ఘంటాలు మోగాయి. వృద్ధ దంపతులు ఒకరికొకరు దండలు మార్పించుకుంటూ, గత జీవితాన్ని గుర్తుచేసుకుంటూ కళ్లలో నీరు పెట్టుకున్నారు. వారిలో చాలామంది “మా పెళ్లి రోజు గుర్తుకువచ్చింది, ఇంత మధురమైన అనుభూతిని మళ్లీ ఇవ్వడం పూజారి గారే సాధ్యమయ్యారు” అంటూ భావోద్వేగానికి గురయ్యారు. పురుషోత్తం శాస్త్రి గారు కార్యక్రమం అనంతరం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించి, పాల్గొన్న జంటలందరికీ స్వయంగా ఆశీర్వదించారు. వ్రతం తర్వాత అన్నదానం కూడా నిర్వహించి గ్రామమంతా ఉత్సాహ వాతావరణంలో మునిగిపోయింది. ఈ సామూహిక షష్టిపూర్తి కార్యక్రమం పట్ల గ్రామస్థులు విపరీతంగా స్పందించారు. “పూజారి గారు మానవత్వానికి నిదర్శనం, ఇలాంటి కార్యక్రమాలు వృద్ధులకు జీవన స్ఫూర్తి ఇస్తాయి” అంటూ ఆయనను కితాబిచ్చారు. ఈ సందర్భంగా గ్రామ యువత కూడా ముందుకు వచ్చి సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గ్రామ పూజారి పురుషోత్తం శాస్త్రి చేసిన ఈ సత్కార్యం ఇప్పుడు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. స్వార్థరహిత సేవ, ప్రేమ, ఆప్యాయం కలిసిన ఈ సంఘటన మానవ సంబంధాలకు కొత్త అర్థం ఇచ్చింది.

# తెలంగాణ చరిత్రలోనే తొలిసారిగా భారీ పెట్టుబడులు!

## ఏకంగా రూ. 13,819 కోట్లు - 17,960 కొత్త ఉద్యోగాలు సృష్టి

తెలంగాణ పర్యాటక రంగం కొత్త మైలురాయిని చేరుకుంది. రాష్ట్ర చరిత్రలోనే తొలిసారిగా పర్యాటక రంగం రూ. 13,819 కోట్ల భారీ పెట్టుబడులను ఆకర్షించింది. ఈ పెట్టుబడులు ప్రభుత్వ-ప్రైవేట్ భాగస్వామ్యంతో పాటు పూర్తిగా ప్రైవేట్ సంస్థల నుంచీ దేశీయ, అంతర్జాతీయ డెవలపర్ల ద్వారా లభించాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా రాష్ట్రంలో మొత్తం 17,960 మందికి పైగా ప్రత్యక్షంగా ఉద్యోగావకా శాలు కల్పించనున్నట్లు పర్యాటక శాఖ ప్రకటించింది. ప్రభుత్వం భాగస్వామ్యంతో చేపట్టనున్న 14 ప్రాజెక్టులకు రూ. 7,081 కోట్లు, పూర్తిగా ప్రైవేట్ రంగంతో చేపట్టనున్న 17 ప్రాజెక్టులకు రూ. 6,738 కోట్లు పెట్టుబడులు సమకూరాయి. వీటితో సుమారు 9 వేల మంది ప్రభుత్వ భాగస్వామ్య ప్రాజెక్టుల్లో, మరో 9 వేల మంది ప్రైవేట్ ప్రాజెక్టుల్లో ఉపాధి పొందనున్నారు. హైదరాబాద్, వికారాబాద్, బుద్ధవనం, నాగార్జునసాగర్, అమ్రాబాద్, సోమశిల వంటి ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో ఎకో, అడ్వెంచర్, వెల్‌నెస్, డెస్టినేషన్ వెడ్డింగ్స్ వంటి నూతన పర్యాటక ప్రాజెక్టులు ప్రారంభమవుతున్నాయి. అనంతగిరి హిల్స్‌లో మేఘా ఇంజినీరింగ్ సంస్థ రూ. 1,021 కోట్లతో 81 ఎకరాల్లో లగ్జరీ “లా వీ వెల్‌నెస్ రిట్రీట్”ను నిర్మిస్తోంది. బుద్ధవనంలో వెడ్డింగ్, వెల్‌నెస్ సెంటర్లతో పాటు మహాబోధి సొసైటీ, థైవాన్ ఫోగువాంగ్ షాన్ వంటి అంతర్జాతీయ సంస్థలు బౌద్ధ మిషనరీ మెడిటేషన్ సెంటర్లను ఏర్పాటు చేయనున్నాయి. సోమశిలను కృష్ణా నది బ్యాక్‌వాటర్‌లో డెస్టినేషన్ వెడ్డింగ్స్ మరియు అడ్వెంచర్ టూరిజం హబ్‌గా అభివృద్ధి చేస్తున్నారు. రామోజీ గ్రూప్ రామోజీ ఫిల్మ్ సిటీలో 600 ఎకరాల్లో రూ. 2,000 కోట్లతో కొత్త టూరిజం ఆకర్షణలను సృష్టిస్తుండగా, మాస్టా స్టూడియోస్ రూ. 550 కోట్లతో “బాహుబలి థీమ్ పార్క్”ను నిర్మిస్తోంది. హైదరాబాద్ నగరం కూడా లగ్జరీ హోటళ్ల కేంద్రంగా రూపుదిద్దుకుంటోంది. ప్రెస్టీజ్ గ్రూప్ రాయదుర్గంలో ఒబెరాయ్ హోటల్, బుద్వేల్‌లో సెయింట్ రెజిస్ వంటి అంతర్జాతీయ హోటల్ బ్రాండ్లు ప్రవేశించనున్నాయి. శంషాబాద్‌లో సిటాడెల్ హోటల్స్ రూ. 500 కోట్లతో అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్‌ను నిర్మిస్తుండగా, నియోపోలిస్‌లో బ్రిగేడ్ గ్రూప్ ఇంటర్‌కాంటినెంటల్ హోటల్ ప్రాజెక్టును రూపొందిస్తోంది. ఈ పెట్టుబడులు తెలంగాణ పర్యాటక రంగాన్ని దేశీయంగా మాత్రమే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో కూడా కొత్త ఎత్తులకు తీసుకెళ్లనున్నాయి. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు బలం చేకూర్చే ఈ అభివృద్ధి, వేలాది యువతకు ఉద్యోగావకాశాలను తెచ్చిపెడుతూ తెలంగాణను ప్రపంచ పర్యాటక పటంలో నిలబెట్టబోతోంది.

# డ్రైవర్‌కి సెల్యూట్! 50 మంది విద్యార్థుల ప్రాణాలు కాపాడి చనిపోయిన వీరుడు

ఆయన మరణం విషాదం అయినా, ఆయన చివరి క్షణం వీరోచితం. కోనసీమ జిల్లా కొత్తపేటలో జరిగిన ఈ సంఘటన హృదయాన్ని తాకింది. సోమవారం ఉదయం గైట్ ఇంజినీరింగ్ కాలేజీ బస్సు ఎప్పటిలాగే 50 మంది విద్యార్థులతో బయలుదేరింది. ఆ బస్సును నడిపింది ఆలమూరు మండలం మడికి గ్రామానికి చెందిన దెందుకూరి నారాయణరాజు (60). మార్గమధ్యంలో మడికి%-%కొత్తపేట 216ఏ జాతీయ రహదారిపై వెళ్తుండగా నారాయణరాజుకు అకస్మాత్తుగా గుండెపోటు వచ్చింది. తీవ్రమైన నొప్పితో తట్టుకోలేని స్థితిలో ఉన్నప్పటికీ, డ్రైవర్‌గా తన బాధ్యతను చివరి క్షణం వరకు నిర్వర్తించాడు. క్షణాల్లో బస్సును క్రమంగా రోడ్డుకి అంచున ఆపి, విద్యార్థుల ప్రాణాలను కాపాడాడు. ఆ వెంటనే బస్సు డివైడర్ వద్దే కుప్పకూలిపోయాడు. విద్యార్థులు తక్షణమే సేఫ్టీ హైవే పెట్రోలింగ్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా, వారు వెంటనే అక్కడికి చేరుకుని నారాయణరాజును ఆసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ఆయన ప్రాణాలు విడిచారు. 50 మంది విద్యార్థులను ప్రమాదం నుంచి రక్షించి తన ప్రాణాలు అర్పించిన ఈ ధైర్యవంతుడు డ్రైవర్‌కి స్థానికులు, కాలేజీ యాజమాన్యం కన్నీటి నివాళులు అర్పించారు. “మంచి డ్రైవర్‌ని, మంచివ్యక్తిని కోల్పోయాం” అంటూ సహచరులు బాధను వ్యక్తం చేశారు. విద్యార్థులతో స్నేహంగా, మానవత్వంతో వ్యవహరించే నారాయణరాజు ప్రాణాలు తమ కళ్ల ఎదుటే తన్ను విడిచిపెట్టడం విద్యార్థులు తట్టుకోలేకపోతున్నారు. ప్రమాదం జరగకము ందే బస్సును కాపాడి తాను ప్రాణాలు కోల్పోవడం ఆయన బాధ్యతాభావానికి నిదర్శనం. నిజంగా ఆయన ప్రాణం పోయినా, 50 మంది విద్యార్థుల ప్రాణాలను నిలబెట్టిన ఈ ఘటన ప్రతి ఒక్కరి గుండెల్లో ఆయనకు చిరస్థాయి గౌరవాన్ని కలిగించింది.

# సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలి



**హనుమకొండ, నవంబర్ 10:** జాతీయ కుటుంబ ప్రయోజన పథకం మృతుల కుటుంబాలకు అందాల్సిన ఆర్థిక సహాయాన్ని తక్షణం అందుబాటులోకి తీసుకురావలసిందిగా అలాగే దళిత కుటుంబాలకు సంబంధించిన డల్లాల భూముల సమస్యలను తక్షణం పరిష్కరించాలంటూ ఈరోజు హనుమకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం గృహపరిష్కార (సమావేశంలో బాధిత కుటుంబాలు అధికారులకు వినతి పత్రాలు అందజేశారు. %ఐదీఖీ% ఆధ్వర్యంలో సముదాయ సమస్యలపై విస్తృత చర్చ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డి గారికిబాధిత కుటుంబాల తరఫున వినతి పత్రాన్ని అందజేసిన వారు బాధిత కుటుంబాలు మాట్లాడుతూ “మా కుటుంబాల జీవనాధారం అంతరించిపోయినా పథక మోసపూరిత ఆలస్యం ఇంకా ముగియలేదు. మాకు హక్కుగా ప్రభుత్వం ఇచ్చిన భూములు కూడా పత్రాల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఈ సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలి” అని కోరారు. జేడీసీ సార్ కలెక్టరేట్ అధికారులకు వెంటనే సంబంధిత శాఖలకు సూచనలు పంపాలని ఆదేశించినట్లు సమాచారం. నాయకులు మాట్లాడుతూ సర్కార్ పాలసీలు ఉన్నా విధానాల్లో అమలు లోతుగా కుదరడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దళిత కుటుంబాల హక్కుల కోసం %ఐదీఖీ% పక్షాన మరింత ఉద్యమాలు చేపట్టనున్నట్లు తెలిపారు



# కొన్ని జిల్లాలకు ఆరెంజ్, ఎల్లో హెచ్చరికలు ׀ తుపాను ప్రభావం కూడా ఉండే అవకాశం



తెలంగాణలో చలి పంజా విసురుతోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ గణనీయంగా పడిపోతుండగా, రాబోయే పది రోజుల్లో చలి మరింతగా పెరగనుందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. నవంబర్ 11 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత అధికంగా ఉంటుందని, ముఖ్యంగా నవంబర్ 13 నుంచి 17 మధ్య కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు పడిపోయే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే తెలంగాణ ప్రణాళిక అభివృద్ధి సంఘం, వాతావరణ శాఖ కలిసి ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేశాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చలి ప్రభావం గట్టిగా కనిపిస్తోంది. మూడు రోజుల వ్యవధిలోనే రాత్రిపూట ఉష్ణోగ్రతలు 18%-%20 డిగ్రీల నుంచి 9%-%13 డిగ్రీల వరకు పడిపోయాయి. ఇక రాబోయే వారం రోజులలో ఈ చలి తీవ్రత మరింతగా పెరగనుంది. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం రంగారెడ్డి, వికారాబాద్, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌లోకి వెళ్లే అవకాశం ఉంది. ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాలకు ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు 9%-%10 డిగ్రీల మధ్య నమోదవుతాయని అంచనా. మరోవైపు, ఎల్లో అలర్ట్‌లో ఉన్న జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 11%-%15 డిగ్రీల మధ్య ఉండే అవకాశముంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా రోజులో 26%-%30 డిగ్రీల మధ్యే నమోదవుతాయని వాతావరణశాఖ తెలిపింది. శనివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా అర్లీలో 14.7 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. హైదరాబాద్ నగర శివారుల్లోనూ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల వరకు పడిపోయాయి. చలి ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నపిల్లలు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. తగినంత బట్టలు ధరించడం, రాత్రి వేళల్లో బయట ఎక్కువ సేపు గడపకూడదని ప్రజలకు సూచించారు. ఇక మరోవైపు, బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణ నిపుణులు తెలిపారు. ఈ నెల 19 లేదా 20న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి, అది బలపడుతూ తుపానుగా మారే అవకాశం ఉందని ఇస్రో వాతావరణ శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. ఈ తుపాను ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్ర తీరాన్ని తాకవచ్చని, దీని ప్రభావం తెలంగాణపై కూడా స్వల్పంగా ఉండవచ్చని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో జల్లులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. తీరప్రాంతాల్లో తుపాను ప్రభావం, అంతర్గత జిల్లాల్లో చలి తీవ్రత ׀ ఈ రెండు అంశాలు కలిసి రాష్ట్ర ప్రజలపై ప్రభావం చూపవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల రాబోయే 10 రోజులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

తెలంగాణలో చలి పంజా విసురుతోంది. రాత్రిపూట ఉష్ణోగ్రతలు రోజురోజుకూ గణనీయంగా పడిపోతుండగా, రాబోయే పది రోజుల్లో చలి మరింతగా పెరగనుందని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. నవంబర్ 11 నుంచి 19 వరకు రాష్ట్రవ్యాప్తంగా చలి తీవ్రత అధికంగా ఉంటుందని, ముఖ్యంగా నవంబర్ 13 నుంచి 17 మధ్య కొన్ని జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 10 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువకు పడిపోయే అవకాశం ఉందని తెలిపింది. ఇప్పటికే తెలంగాణ ప్రణాళిక అభివృద్ధి సంఘం, వాతావరణ శాఖ కలిసి ఆరెంజ్, ఎల్లో అలర్ట్‌లు జారీ చేశాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో చలి ప్రభావం గట్టిగా కనిపిస్తోంది. మూడు రోజుల వ్యవధిలోనే రాత్రిపూట ఉష్ణోగ్రతలు 18%-%20 డిగ్రీల నుంచి 9%-%13 డిగ్రీల వరకు పడిపోయాయి. ఇక రాబోయే వారం రోజులలో ఈ చలి తీవ్రత మరింతగా పెరగనుంది. వాతావరణ నిపుణుల అంచనా ప్రకారం రంగారెడ్డి, వికారాబాద్, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, కామారెడ్డి, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల్లో రాత్రిపూట కనిష్ఠ ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌లోకి వెళ్లే అవకాశం ఉంది. ఆసిఫాబాద్, భూపాలపల్లి, మంచిర్యాల జిల్లాలకు ఇప్పటికే ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఈ ప్రాంతాల్లో రాత్రిపూట ఉష్ణోగ్రతలు 9%-%10 డిగ్రీల మధ్య నమోదవుతాయని అంచనా. మరోవైపు, ఎల్లో అలర్ట్‌లో ఉన్న జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 11%-%15 డిగ్రీల మధ్య ఉండే అవకాశముంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు కూడా రోజులో 26%-%30 డిగ్రీల మధ్యే నమోదవుతాయని వాతావరణశాఖ తెలిపింది. శనివారం రాత్రి ఆదిలాబాద్ జిల్లా అర్లీలో 14.7 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. హైదరాబాద్ నగర శివారుల్లోనూ ఉష్ణోగ్రతలు 15 డిగ్రీల వరకు పడిపోయాయి. చలి ప్రభావం పెరుగుతున్న నేపథ్యంలో వృద్ధులు, చిన్నపిల్లలు, ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. తగినంత బట్టలు ధరించడం, రాత్రి వేళల్లో బయట ఎక్కువ సేపు గడపకూడదని ప్రజలకు సూచించారు. ఇక మరోవైపు, బంగాళాఖాతంలో ఏర్పడే అల్పపీడనం ఆంధ్రప్రదేశ్ తీరాన్ని తాకే అవకాశం ఉన్నట్లు వాతావరణ నిపుణులు తెలిపారు. ఈ నెల 19 లేదా 20న ఆగ్నేయ బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడి, అది బలపడుతూ తుపానుగా మారే అవకాశం ఉందని ఇస్రో వాతావరణ శాస్త్రజ్ఞులు పేర్కొన్నారు. ఈ తుపాను ఉత్తర తమిళనాడు, దక్షిణ ఆంధ్ర తీరాన్ని తాకవచ్చని, దీని ప్రభావం తెలంగాణపై కూడా స్వల్పంగా ఉండవచ్చని చెప్పారు. కొన్ని ప్రాంతాల్లో జల్లులు పడే అవకాశం ఉందని హెచ్చరించారు. తీరప్రాంతాల్లో తుపాను ప్రభావం, అంతర్గత జిల్లాల్లో చలి తీవ్రత ׀ ఈ రెండు అంశాలు కలిసి రాష్ట్ర ప్రజలపై ప్రభావం చూపవచ్చని అధికారులు హెచ్చరిస్తున్నారు. అందువల్ల రాబోయే 10 రోజులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# ప్రముఖ ఫార్మా సంస్థ భారీ పెట్టుబడి.. రూ.5వేల కోట్లతో, ఆ ప్రాంతం దశ తిరిగింది

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌కు ఫార్మా రంగంలో మరో భారీ పెట్టుబడి వచ్చింది. విశాఖపట్నంలో లారస్ ల్యాబ్స్ రూ.5,000 కోట్లకు పైగా పెట్టుబడితో అత్యాధునిక ప్లాంట్‌ను నిర్మిస్తోంది. 532 ఎకరాల స్థలంలో రాబోయే 8 ఏళ్లలో 600 మిలియన్ డాలర్ల పెట్టుబడితో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. లారస్ ల్యాబ్స్ రాకతో స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచుతుంది అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు మరో భారీ పెట్టుబడి వచ్చింది.. ఈసారి ఫార్మా రంగంలో విశాఖపట్నంలో మరో భారీ పరిశ్రమ వస్తోంది. లారస్ ల్యాబ్స్ రూ.5,000 కోట్లకు పైగా పెట్టుబడితో అత్యాధునిక ప్లాంట్‌ను నిర్మిస్తోంది. ఈ ప్రాజెక్టు కోసం ఏపీ ప్రభుత్వం 532 ఎకరాల స్థలాన్ని కేటాయించింది. రాబోయే 8 ఏళ్లలో 600 మిలియన్ డాలర్లు (సుమారు రూ.5,280 కోట్లు) పెట్టుబడి పెట్టాలని సంస్థ భావిస్తోంది. ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ తయారీ కేంద్రాన్ని నిర్మిస్తామని లారస్ ల్యాబ్స్ వ్యవస్థాపకులు, సీఈఓ చావా సత్యనారాయణ తెలిపారు. ప్రతి ఏటా రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో పనులు ప్రారంభిస్తామని సత్యనారాయణ వివరించారు. భవిష్యత్తులో అవసరాలకు అనుగుణంగా మరిన్ని పెట్టుబడులు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ భారీ పెట్టుబడితోవిశాఖపట్నం మెడికల్ రంగంలో మరింత అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నారు. ఈ ప్లాంట్ ఏర్పాటైతే స్థానికంగా ఉపాధి అవకాశాలను కూడా పెరుగుతాయంటున్నారు.లారస్ ల్యాబ్స్, ఫార్మా పరిశ్రమల్లో కీలకమైన ఫెర్మెంటేషన్ యూనిట్‌ను మొదట మైసూర్‌లో ఏర్పాటు చేయాలని భావించింది. అయితే ఇప్పుడు ఈ యూనిట్‌ను విశాఖ పట్నంలోనే ఏర్పాటు చేయనున్నట్లు సంస్థ తెలిపింది. విశాఖపట్నంలో మెరుగైన మౌలిక సదుపాయాలు,



నౌకాశ్రయం అందుబాటులో ఉండటంతో పాటుగా అలాగే వ్యర్థాలను శుద్ధి చేసే సదుపాయాలు సిద్ధంగా ఉండటమే కారణం అంటున్నారు. ఈ పనులను వేగంగా చేపడతామని లారస్ ల్యాబ్స్ ఎర్నింగ్స్ కాల్‌లో వెల్లడించింది. ఫెర్మెంటేషన్ ప్రక్రియ అనేది మెడిసిన్ తయారీలో చాలా ముఖ్యం. దీనికి అవసరమైన యూనిట్‌ను విశాఖపట్నంలో ఏర్పాటు చేయడం వల్ల సంస్థ కార్యకలాపాలు మరింత సులభతరం అవుతాయి.అయితే మైసూర్‌లో ఈ సదుపాయాలు ఇంకా సిద్ధం కాకపోవడంతో.. విశాఖనే అనుకూలమైన ప్రాంతంగా ఎంచుకున్నారు. లారస్ ల్యాబ్స్‌కు హైదరాబాద్, విశాఖపట్నం, బెంగళూరు, ముంబై, కాన్పూర్‌లలో తయారీ, రీసెర్చ్ కేంద్రాలు ఉన్నాయి. ఈ సంస్థలో 7,000 మందికి పైగా ఉద్యోగులు పనిచేస్తున్నారు. విశాఖలో కొత్త యూనిట్ ఏర్పాటుతో సంస్థ కార్యకలాపాలను విస్తరిస్తోంది. మొత్తం మీద లారస్ ల్యాబ్స్ రాకతో మరో భారీ పెట్టుబడి విశాఖపట్నానికి వచ్చింది.

## శిక్ష పూర్తైనా జైళ్లలోనే ఖైదీలు.. ప్రత్యేక పథకంతో కేంద్రం అద్భుత అవకాశం..



అమరావతి :శిక్ష పూర్తైనా, బెయిల్ వచ్చినా ఆర్థిక ఇబ్బందుల వల్ల అనేక మంది ఖైదీలు జైళ్లలోనే మగ్గుతున్నారు. ఈ నేపథ్యంలో జైళ్లపై భారం తగ్గించేందుకు, పేద ఖైదీలకు సహాయం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకం తీసుకొచ్చింది. అయితే పుష్కలంగా నిధులు ఉన్నా ఈ పథకాన్ని రాష్ట్రాలు సరిగా ఉపయోగించుకోవడం లేదు. తెలంగాణలో ఐదుగురు మాత్రమే ఈ పథకం ద్వారా లబ్ధి పొందితే.. మూడేళ్లలో ఆంధ్రప్రదేశ్‌లో ఒక్కరూ కూడా దీన్ని ఉపయోగించుకోకపోవడం గమనార్హం. దీంతో ఈ పథకాన్ని వినియోగించుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం లేఖ రాసింది.శిక్ష పూర్తి అయినా, బెయిల్ మంజూరు అయినా.. చాలా మంది ఖైదీలు జైళ్లలోనే మగ్గుతున్నారు. కోర్టులు విధించిన ఆర్థిక పూచీకత్తులు జరిమానాలు చెల్లించలేక జైళ్లలోనే ఉండిపోతున్నారు. ఇలాంటి పేద ఖైదీలకు సహాయం చేయడానికి.. మూడేళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పథకం తీసుకొచ్చింది. అయితే అర్హులైన ఖైదీలను గుర్తించేందుకు రాష్ట్రాల అధికార యంత్రాంగాలు తగిన చొరవ చూపకపోవడంతో పాటు చాలా మందికి అవగాహన లేకపోవడం వల్ల దీన్ని సరిగ్గా ఉపయోగించుకోవడం లేదు. ఆంధ్రప్రదేశ్‌లో పాటు తెలంగాణలోనూ ఇదే పరిస్థితి ఉంది. ఈ పథకం ఉపయోగించుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వాల చొరవ కూడా తగ్గిపోయింది. దీంతో ఆర్థిక పూచీకత్తులు, జరిమానాలు చెల్లించలేని పేద ఖైదీలను గుర్తించి.. ఈ పథకం ఉపయోగించుకోవాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు లేఖ రాసింది.కేంద్రం ప్రత్యేక పథకం..

జైళ్లల్లో సామర్థ్యానికి మించి ఖైదీలు ఉండటాన్ని నియంత్రించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా నిరుపేద ఖైదీలకు సాయం చేసేందుకు ఈ పథకం తీసుకొచ్చింది. దీనికోసం ప్రత్యేకంగా సెంట్రల్ నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేసింది. దాని ఖాతాలో పుష్కలంగా నిధులు ఉన్నా.. రాష్ట్రాలు వాటిని వినియోగించుకోలేకపోతున్నాయి. ఈ క్రమంలో నిధులు ఉన్నా ఉపయోగించుకోవడం లేదని.. వాటిని సద్వినియోగం చేసుకోవాలంటూ కేంద్ర హోం శాఖ ఇటీవల అన్ని రాష్ట్రాలకూ లేఖ రాసింది.

ఏపీలో నిరుపయోగంగా పథకం..

గత మూడేళ్లుగా (2023-24, 2024-2025, 2025-26 ఆర్థిక సంవత్సరాలు) ఈ పథకం అమల్లో ఉన్నా.. ఆంధ్రప్రదేశ్ నుంచి ఏ ఒక్కరూ దీన్ని ఉపయోగించుకోలేకపోవడం గమనార్హం. ఇక తెలంగాణలో ( 2024-25 ఆర్థిక సంవత్సరంలో) కేవలం ఐదుగురే లబ్ధి పొందడం.. తెలుగు రాష్ట్రాల్లో అధికార యంత్రాంగాల పనితీరుకు అద్దం పడుతోంది. ఇక దేశంలో మొత్తంగా చూస్తే 2023-24లో 17 మంది, 2024-25లో 93 మంది, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (జులై వరకూ) 34 మంది ఈ పథకాన్ని ఉపయోగించుకున్నారు. ఉత్తరాఖండ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు.. మెరుగ్గా ఉపయోగించుకుంటున్నాయి.

ఇలా ప్రయోజనం పొందొచ్చు..

ఆర్థిక స్తోమత లేక బెయిల్ పూచీకత్తులు, జరిమానాలు చెల్లించలేని వారి సమాచారాన్ని.. జైలు అధికారులు జిల్లా న్యాయసేవాధికార సంస్థకు ఇస్తారు. అనంతరం న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి.. సదరు ఖైదీల ఆర్థిక పరిస్థితిపై విచారించి పూర్తి నివేదిక సిద్ధం చేస్తారు. ఇలా రెండు మూడు వారాలకు ఒకసారి.. పేద ఖైదీల లిస్ట్‌ను కలెక్టర్ నేతృత్వంలోని సాధికార కమిటీ ముందుకు తెస్తారు.

నివేదిక ఆధారంగా ఖైదీ ఆర్థిక పరిస్థితులను కమిటీ పరిశీలిస్తుంది. ఖైదీకి అర్హతలు ఉన్నాయని కమిటీ భావిస్తే.. సదరు వ్యక్తికి బెయిల్ మంజూరు చేయడానికి రూ. 40 వేల వరకు ఆర్థిక పూచీకత్తు ఇస్తారు. జిల్లా స్థాయిలో సాధికార కమిటీ ఆమోదం తర్వాత.. సెంట్రల్ నోడల్ ఏజెన్సీ ఖాతా నుంచి జిల్లా కలెక్టర్లే సొమ్మును నేరుగా విత్‌డ్రా చేసి సంబంధిత కోర్టుకు సమర్పిస్తారు. కాగా, శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకైతే జరిమానా సొమ్ము రూ. 25 వేల వరకు చెల్లించడానికి కమిటీ ఆమోదం తెలుపుతుంది. అంతకంటే ఎక్కువ పూచీకత్తు, లేదా జరిమానాలపై రాష్ట్ర స్థాయి కమిటీ నిర్ణయం తీసుకుంటుంది.

ఈ నేరాలు చేసిన వారికి వర్తించదు..

కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన నేరాలు చేసి.. కొన్ని చట్టాల కింద అరెస్ట్ అయిన వారు ఈ పథకానికి అనర్హులుగా ప్రకటించింది. అవినీతి నిరోధక చట్టం, మనీ లాండరింగ్ నిరోధక చట్టం, మాదకద్రవ్యాల నిరోధక చట్టం, చట్ట విరుద్ధ కార్యకలాపాల నియం త్రణ చట్టం (ఉపా) కేసుల్లో అరెస్టైన, శిక్ష పడ్డ ఖైదీలు ఈ పథకానికి అర్హులు కాదు.

## ఎట్టకేలకు కొత్త ఫ్లైఓవర్.. ఆ ప్రాంతంలోనే.. విశాఖపట్నానికి దూసుకెళ్లిపోవచ్చు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల పనులు జోరుగా సాగుతున్నాయి. శ్రీకాకుళం జిల్లా రణస్థలంలో రూ.242 కోట్లతో ఫ్లైఓవర్ నిర్మాణం వేగంగా జరుగుతోంది. గతంలో బైపాస్ వివాదాలతో ఆగిపోయిన పనులు ఇప్పుడు పైవంతెన రూపంలో ముందుకు సాగుతున్నాయి. మొన్నటి వరకు వర్షాలు ముంచెత్తగా.. కొద్ది రోజులుగా వర్షాలు తగ్గడంతో పనులు వేగవంతమయ్యాయి. ఈ నెల 11 నుంచి ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నారు.. అలాగే నిర్మాణంలో 15 శాతం పూర్తయింది. ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారుల పనులు ఊపందుకున్నాయి.. కేంద్రం సహకారంతో వీలైనంత త్వరగా పనులు పూర్తిచేసే దిశగా అడుగులు పడుతున్నాయి. శ్రీకాకుళం జిల్లా రణస్థలం కూడలిలో నేషనల్ హైవే విస్తరణలో భాగంగా ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు జరుగుతు న్నాయి. గతంలో బైపాస్ నిర్మాణం వివాదాల వల్ల నిలిచిపోవడంతో ఎన్‌హెచ్‌ఏఐ ఈ ఎలివేటెడ్ ఫ్లై ఓవర్ నిర్మించనునంది. రణస్థలం కూడలిలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఫ్లైఓవర్‌ను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం రూ.242 కోట్లు కేటాయించింది. ఈ నిధులతో టెండర్ ప్రక్రియ కూడా పూర్తయింది. ఒక గుత్తేదారు సంస్థ ఈ పనులను చేపట్టింది. ఏప్రిల్ నెలలో పనులు మొదలయ్యాయి. అయితే, వర్షాకాలం రావడంతో పనులు కొంచెం నెమ్మదిగా సాగాయి. ఇప్పుడు వర్షాలు తగ్గుముఖం పట్టడంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. గతంలో రణస్థలం వద్ద బైపాస్ రోడ్డు నిర్మించాలని అనుకున్నారు. కానీ, కొన్ని కారణాల వల్ల ఆ ప్రణాళిక ఆగిపోయింది. అందుకే, ఇప్పుడు కూడలిలోనే పైవంతెన కట్టాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఏఐ) నిర్ణయించింది. ఈ పైవంతెన నిర్మాణం పూర్తయితే, వాహనాల రాకపోకలు సులభతరం అవుతాయి. ట్రాఫిక్ సమస్యలు తగ్గుతాయి. పైవంతెన నిర్మాణంలో భాగంగా, సర్వీసు రోడ్డుకు రెండు వైపులా స్థలాన్ని ఉపయోగించుకుంటున్నారు. అక్కడ గోడలు కడుతున్నారు.. రెండు వైపులా కాలువలను కూడా నిర్మిస్తున్నారు. ఈ నిర్మాణ పనులు పూర్తయిన తర్వాత, ఆ సంస్థ పదేళ్ల పాటు పైవంతెన నిర్వహణ బాధ్యతలను చూసుకుంటుంది. అంటే, పైవంతెనను బాగుచేయడం, శుభ్రంగా ఉంచడం వంటి పనులను ఆ సంస్థ చేస్తుంది.ఈ నెల 11వ తేదీ నుంచి ట్రాఫిక్ డైవర్ట్ చేస్తున్నారు. ఈ వంతెన నిర్మాణం వల్ల, వాహనాల రాకపోకలను తాత్కాలికంగా మళ్లిస్తున్నారు. శ్రీకాకుళం నుంచి విశాఖపట్నం వెళ్లేవారు, అలాగే విశాఖపట్నం నుంచి శ్రీకాకుళం వచ్చే వాహనదారులు ఈ మార్పులను గమనించాలి. తహసీల్దార్ కార్యాలయం నుంచి సీఐ కార్యాలయం వరకు, పోలీసు స్టేషన్ నుంచి విద్యుత్ ఉపకేంద్రం వరకు ఉన్న సర్వీసు రోడ్లపై వాహనాలను అనుమతించరు. వంతెన నిర్మాణానికి అవసరమైన పెద్ద పెద్ద ఇనుప దూలాలను (గడ్డర్లను) దన్నానపేటలో ఉన్న ప్రత్యేక స్థలంలో తయారు చేస్తున్నారు. ఈ పనులను వేగంగా పూర్తి చేసి, అనుకున్న సమయం కంటే ముందే పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ కృషి చేస్తోంది. ఈ ట్రాఫిక్ మళ్లింపు సమయంలో, సర్వీసు రోడ్లపై ఎక్కడా వాహనాలు ఆపవద్దని అధికారులు సూచిస్తున్నారు. కూడలిలో వ్యాపారం చేసేవారు కూడా ఈ విషయంలో సహకరించాలని కోరారు. ఇప్పటివరకు మొత్తం నిర్మాణ పనులలో 15 శాతం పూర్తయిందని నిర్మాణ సంస్థ తెలిపింది.


## అందెశ్రీ మృతికి ఆ నిర్లక్ష్యమే కారణం.. గాంధీ హాస్పిటల్ వైద్యుల కీలక ప్రకటన

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రచయిత, ప్రజాకవి అందెశ్రీ హార్ట్‌స్ట్రోక్‌తో కన్నుమూసినట్లు గాంధీ వైద్యులు ప్రకటించారు. ఆయన గత 15 ఏళ్లుగా అధిక రక్తపోటుతో బాధపడుతుండగా.. ఇటీవల మందులు వాడకపోవడం, అనారోగ్యాన్ని నిర్లక్ష్యం చేయడమే మరణానికి కారణమని వైద్యులు తెలిపారు. ఆయన మృతికి సీఎం రేవంత్ రెడ్డి సంతాపం తెలిపి.. అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' రచయిత, ప్రముఖ కవి, గేయ రచయిత అందెశ్రీ కన్నుమూసిన సంగతి తెలిసిందే. ఇవాళ తెల్లవారుజామున లాలాగూడలోని ఇంట్లో కుప్పకూలి పడిపోయిన అందెశ్రీ ని కుటుంబసభ్యులు హుటాహుటినగాంధీ హాస్పిటల్‌కు తరలించారు. అయితే, ఆయన్ను పరీక్షించిన వైద్యులు అప్పటికే మరణించినట్లు నిర్ధారించారు. తాజాగా.. అందెశ్రీ మృతికి కారణాలను గాంధీ ఆస్పత్రి హెచ్‌వోడీ జనరల్ డాక్టర్ సునీల్ కుమార్, డాక్టర్ సింధూర మీడియాకు వెల్లడించారు. అందెశ్రీ హార్ట్‌స్ట్రోక్ కారణంగా మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. ఆయన గత 15 ఏళ్లుగా హైపర్ టెన్షన్ (అధిక రక్తపోటు) సమస్యతో బాధపడుతున్నారు.

**నేలకొరిగిన సాహితీ శిఖరం.. ప్రకృతి కవి అందెశ్రీ ఇకలేరు**

%ఖుతీష్ట్రఱఅఝ ణవవజూఖఎ ుశీఝఎ% నవంబర్ 10 ఎపిసోడ్: పారు జైలుకి! గ్రానీకి జ్యో వెన్నుపోటు.. కేక పుట్టించిన తాత, మనవడు..

గత నెల రోజులుగా ఆయన బీపీ కంట్రోల్‌కు సంబంధించిన మందులు వాడటం లేదని డాక్టర్ సునీల్ కుమార్ తెలిపారు. గత మూడు రోజులుగా ఆయన అనారోగ్యంగా ఉన్నప్పటికీ హాస్పిటల్‌కు వెళ్లలేదని చెప్పారు. ఆదివారం రాత్రి భోజనం తర్వాత మామూలుగానే పడుకున్న అందెశ్రీ.. ఉదయం కుటుంబసభ్యులు చూసేసరికి బాత్‌రూమ్ వద్ద కింద పడిపోయి ఉన్నారు. ఆయన మరణించి దాదాపు ఐదు గంటలు అయి ఉండొచ్చని డాక్టర్ సింధూర అంచనా వేశారు. ఆరోగ్య విషయంలో ఆయన చూపిన నిర్లక్ష్యమే ఈ విషాదానికి దారితీసిందని వైద్యులు స్పష్టం చేశారు.అందెశ్రీ మృతిపట్ల రాష్ట్రంలో రాజకీయ, సాహిత్య ప్రముఖులు తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు అనేక ప్రముఖ నాయకులు ఆయన సేవలను స్మరించుకుంటూ సంతాపం తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి తన పాటతో ఊపిరి పోసిన అందెశ్రీ గౌరవార్థం ఆయన అంత్యక్రియలను



అధికార లాంఛనాలతో నిర్వహించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ మేరకు సీఎస్ ఏర్పాట్లు చేస్తున్నారు.

**అక్షరం ముక్క రాని ప్రజాకవి**

చిన్నతనంలో గొర్రెల కాపరిగా జీవితాన్ని ప్రారంభించిన అందెశ్రీ.. ఏనాడూ బడి మొహం చూడకపోయినా తనలోని అపారమైన ప్రతిభతో ప్రజాకవిగా ఎదిగారు. ఆయన రచించిన 'మాయమై పోతున్నాడమ్మా మనిషన్నవాడు', తెలంగాణ రాష్ట్ర గీతం 'జయ జయహే తెలంగాణ' ఆయనకు చిరస్మరణీయమైన కీర్తిని తెచ్చిపెట్టాయి. ఆయన సాహిత్య సేవకు గుర్తింపుగా కాకతీయ విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్‌ను సైతం ప్రదానం చేసింది. తెలంగాణ నేల గళాన్ని, ఉద్యమ స్ఫూర్తిని తన పాటల్లో నింపిన అందెశ్రీ లేని లోటు నిజంగా పూడ్చలేనిదే.

**ప్రముఖ కవి అందెశ్రీ కన్నుమూత**

ప్రముఖ కవి, తెలంగాణ ఉద్యమ గాయకుడు అందెశ్రీ (64) కన్నుమూశారు. ఇవాళ ఉదయం ఇంట్లో అకస్మాత్తుగా కుప్పకూలిన ఆయన్ను ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే మృతి చెందారు. 'జయ జయహే తెలంగాణ' గీతంతో తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయిన అందెశ్రీ మృతితో సాహితీ లోకం తీరని లోటులో మునిగింది. సీఎం రేవంత్ రెడ్డి సహా.. పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు.ప్రముఖ కవి, గేయ రచయిత, తెలంగాణ ఉద్యమ గాయకుడు అందెశ్రీ (64) కన్నుమూశారు. ఇవాళ తెల్లవారుజామున ఆయన తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలిపోవడంతో.. కుటుంబ సభ్యులు వెంటనే హైదరాబాద్ గాంధీ హాస్పిటల్ తరలించారు. పరిస్థితి విషమించి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆయన కన్నుమూశారు. ఆయన మృతితో అభిమానులు, సాహితీ లోకం విషాదంలో మునిగింది. ఇక అందెశ్రీ మృతిపట్ల సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అందెశ్రీ మరణం తెలంగాణ సాహితీ లోకాని తీరని లోటని అన్నారు. అందెశ్రీ అంత్యక్రియలు అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని సూచించారు. ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సీఎస్‌కు ఆదేశాలు జారీ చేశారు.ఇక అందెశ్రీ మృతిపట్ల పలువురు ప్రముఖులు సంతాపం తెలిపారు. మాజీ సీఎం కేసీఆర్, కేంద్రమంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి, తెలంగాణ మంత్రులు, ప్రముఖ కవి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, సినీ గాయకుడు వందేమాతరం శ్రీనివాస్ తదితరులు ఆయన మరణం పట్ల దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి ఆ భగవంతులు ధైర్యం ప్రసాదించాలని ప్రార్థించారు.కాగా, అందెశ్రీ అసలు పేరు అందె ఎల్లయ్య. వరంగల్ జిల్లా మద్దూరు మండలం రేబర్తి గ్రామంలో 1961 జులై 18న ఆయన జన్మించారు. చిన్నతనం నుంచే కష్టాలను అనుభవించారు. ఏ విధమైన సాహితీ నేపథ్యం లేకుండానే తనలోని అపారమైన ప్రతిభతో అగ్రశ్రేణి కవుల్లో ఒకరిగా ఎదిగారు. ఆయన పాటల్లో తెలంగాణ గ్రామీణ జీవితం, యాస, సంస్కృతి, ఉద్యమ స్ఫూర్తి ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. అందెశ్రీ కేవలం కవిగానే కాక, తెలంగాణ సాంస్కృతిక, రాజకీయ చరిత్రలో చెరగని ముద్ర వేశారు. ఆయన తన పాటలతో, కవిత్వంతో తెలంగాణ ఉద్యమానికి నూతనోత్తేజాన్ని ఇచ్చారు.'జయ జయహే తెలంగాణ' గేయం ఆయన రాసిన గేయాలలో అత్యంత ప్రజాదారణ పొందింది. తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచింది. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ సమయంలో ఈ పాట ఉద్యమకారులను ఎంతగానో ఉత్తేజపరిచింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత.. రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జయ జయహే తెలంగాణ గీతాన్ని తెలంగాణ రాష్ట్ర గేయంగా ప్రకటించి, ఆయనకు ఘనమైన గౌరవాన్ని అందించింది. ఈ పాట తెలంగాణ రాష్ట్ర సమున్నత చరిత్రను, పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పింది. అందెశ్రీ అనేక సినిమాలకు పాటలు కూడా రాశారు. 2006లో గంగ సినిమాకు నంది పురస్కారాన్ని అందుకున్నారు. అందెశ్రీ మృతి వార్త విని రాష్ట్ర రాజకీయ, సాహిత్య ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన మరణం తీరని లోటని విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ఏపీ ప్రజలకు శుభవార్త..

## ఆ ఇళ్లు, స్థలాలు మీ సొంతమే.. దర్జాగా అమ్ముకోవచ్చు, కొనుక్కోవచ్చు!

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామాల్లో ఆస్తి హక్కుల కోసం ఎదురుచూస్తున్న వారికి శుభవార్త. స్వామిత్వ పథకం రెండో విడతలో భాగంగా 45 లక్షల ఆస్తులకు ప్రాపర్టీ కార్డులు జారీ చేయనున్నారు. ప్రజల అభ్యంతరాలను స్వీకరించడానికి నేటి నుంచి ప్రత్యేక గ్రామ సభలు నిర్వహిస్తున్నారు. మార్చి నెలాఖరు నాటికి కోటి కార్డులు పంపిణీ లక్ష్యం. ఈ స్వామిత్వకు సంబంధించిన పూర్తి వివరాలు ఇలా ఉ న్నాయి.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆస్తి హక్కుల కోసం దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న వారికి తీపికబురు చెప్పింది. రాష్ట్రవ్యాప్తంగా గ్రామాల్లో ఇళ్లు, స్థలాలకు ప్రాపర్టీ కార్డులు జారీ చేసే ప్రక్రియలో భాగంగా.. ప్రజల నుంచి అభ్యంతరాలను స్వీకరించడానికి నేటి నుంచి ప్రత్యేక గ్రామ సభలు నిర్వహించనున్నారు. స్వామిత్వ పథకం రెండో విడతలో భాగంగా 45 లక్షల ఆస్తులకు ఈ కార్డులు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ గ్రామ సభలు ప్రజలకు తమ ఆస్తుల విషయంలో ఏవైనా అభ్యంతరాలుంటే తెలియజేయడానికి ఒక అవకాశం కల్పిస్తాయి. ప్రభుత్వం ఈ కార్డులను స్వామిత్వ పథకం కింద అందిస్తోంది. ఈ పథకం ముఖ్య ఉద్దేశ్యం గ్రామాల్లోని ఆస్తులకు స్పష్టమైన యాజమాన్య హక్కులు కల్పించడం. ఈ ప్రాపర్టీ కార్డులు గ్రామాల్లోని ఇళ్లు, స్థలాలకు సంబంధించిన అధికారిక పత్రాలు. వీటి ద్వారా ఆస్తి ఎవరిదో స్పష్టంగా తెలుస్తుంది. ఇది భవిష్యత్తులో ఆస్తి వివాదాలను తగ్గించడానికి సహాయపడుతుంది.డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ నెల 22 వరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, రెవెన్యూ, సర్వే శాఖలు కలిసి ఈ గ్రామ సభలు నిర్వహిస్తాయి. డ్రోన్ సర్వే తర్వాత, 2,300 గ్రామాల్లో సిబ్బంది క్షేత్రస్థాయిలో పరిశీలించి ఆస్తుల కొలతలను నిర్ధారించారు. గ్రామ సభల్లో ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించిన తర్వాతే ప్రాపర్టీ కార్డులు జారీ చేస్తారు మార్చి నెలాఖరు నాటికి రాష్ట్రవ్యాప్తంగా మొత్తం కోటి కార్డులు పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా గ్రామ సభలు

నేటి నుంచి రాష్ట్రంలోని 2,344 గ్రామాల్లో గ్రామ సభలు ప్రారంభం కానున్నాయి. ఈ సభల్లో గ్రామాల్లోని ఆస్తుల వివరాలను అధికారులు ప్రజలకు తెలియజేస్తారు. పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామ సర్వేయర్, రెవెన్యూ అధికారి, డిజిటల్ అసిస్టెంట్లు ఈ ప్రక్రియలో పాల్గొంటారు. ప్రజల వద్ద ఉన్న ఆస్తులకు సంబంధించిన ఆధారాలను అధికారులు పరిశీలిస్తారు. ఏవైనా అభ్యంతరాలుంటే వాటిని నమోదు చేసుకుని, వారం రోజుల్లోగా పరిష్కరిస్తారు. గ్రామ సభలకు హాజరు కాని వారి ఇంటింటికీ వెళ్లి అధికారులు సంతకాలు సేకరిస్తారు. ఆస్తి యజమానుల వివరాలు తెలియని పక్షంలో, ఇంటి పన్ను వివరాలను ప్రామాణికంగా తీసుకుంటారు. ఆధార్, మొబైల్ నంబర్, డాక్యుమెంట్లు వంటి వివరాలను సేకరించి, వాటిని డిజిటల్ రూపంలోకి మారుస్తారు. గ్రామ సభల్లో తీసుకున్న నిర్ణయాలను గ్రామ సభ రిజిస్టర్‌లో నమోదు చేస్తారు. ఒకవేళ గ్రామ సభల్లో అభ్యంతరాలకు పరిష్కారం లభించకపోతే, ఫాం-19 ద్వారా అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుంది. దీని ద్వారా రీసర్వే కోసం డిప్యూటీ తహసీల్దార్‌కు దరఖాస్తు పంపవచ్చు. ఈ ప్రక్రియ ద్వారా గ్రామాల్లోని ఆస్తుల వివరాలను స్పష్టంగా నమోదు చేసి, డిజిటలీకరణ చేయడమే లక్ష్యంగా అధికారులు పనిచేస్తున్నారు.

చట్టబద్ధమైన హక్కులు

గ్రామీణ ప్రాంతాల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న వారికి, అనాధీన, ఆక్రమిత భూముల్లో ఉంటున్న వారికి ఇప్పుడు చట్టబద్ధంగా హక్కులు కల్పించనున్నారు. ప్రతి ఆస్తిని గుర్తించి, దాని విలువను లెక్కించి, యజమానికి హక్కులు కల్పించనున్నారు. ఈ ప్రాపర్టీ కార్డుల ద్వారా బ్యాంకుల నుంచి రుణాలు పొందడంతో పాటు, ఆస్తుల క్రయ విక్రయాలు కూడా సులభతరం అవుతాయి. గ్రామీణ ప్రాంతాల్లోని అనేక కుటుంబాలు తమ భూములు, ఇళ్లపై చట్టబద్ధమైన హక్కులు లేక ఇబ్బందులు పడుతున్నాయి. బ్యాంకుల్లో తమ ఆస్తులను తనఖా పెట్టి రుణాలు పొందలేకపోతున్నారు. అలాగే, వాటిని అమ్మడం లేదా కొనడం కూడా సాధ్యం కావడం లేదు. కొన్ని రకాల భూముల విషయంలో వివాదాలు కూడా పెరుగుతున్నాయి. ఈ సమస్యలన్నింటికీ పరిష్కారంగా ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టింది.ఈ కొత్త విధానంలో, గ్రామంలోని ప్రతి ఇంటిని, భూమిని గుర్తించి, వాటికి ఒక విలువను నిర్ణయిస్తారు. ఆ తర్వాత, ఆస్తి యజమానికి ఒక "ప్రాపర్టీ కార్డు" ఇస్తారు. ఈ కార్డు ఒక అధికారిక పత్రం లాంటిది. దీనితో యజమానులు తమ ఆస్తులపై పూర్తి హక్కులు పొందుతారు. ఈ ప్రాపర్టీ కార్డుల వల్ల అనేక ప్రయోజనాలున్నాయి. ముఖ్యంగా, బ్యాంకుల నుంచి సులభంగా రుణాలు తీసుకోవచ్చు. వ్యాపారాలు చేసుకోవడానికి, ఇళ్లు నిర్మించుకోవడానికి ఇది ఎంతో ఉపయోగపడుతుంది. అంతేకాకుండా, తమ ఆస్తులను ఇతరులకు అమ్మడం లేదా కొనడం కూడా సులభం అవుతుంది. ప్రభుత్వానికి చెందిన ఆస్తులను కూడా ఈ పథకం కింద గుర్తిస్తారు. ఆయా ప్రభుత్వ శాఖలకు సంబంధించిన ఆస్తులను మ్యాపింగ్ చేసి, వాటిని ఆయా శాఖలకే కేటాయిస్తారు. దీనివల్ల ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ కూడా మెరుగుపడుతుంది. ఈ స్వామిత్వ పథకాన్ని కేంద్ర పంచాయతీరాజ్ శాఖ పర్యవేక్షిస్తోంది. సర్వే ఆఫ్ ఇండియా సంస్థ సాంకేతిక సహాయాన్ని అందిస్తోంది. ఈ పథకం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆర్థికాభివృద్ధికి, ఆస్తుల క్రమబద్ధీకరణకు ఎంతగానో దోహదపడుతుందని భావిస్తున్నారు.

# ఏపీలో రైతులకు గుడ్‌న్యూస్.. ఈ పంట సాగు చేస్తే ఎకరాకు రూ.1.49 లక్షలు ఉచితంగా ఇస్తారు

అమరావతి :రైతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బంపరాఫర్ ప్రకటించింది! మునగ సాగును ప్రోత్సహిస్తూ, మహిళా రైతుల ద్వారా ఆదాయ వనరుగా మార్చాలని ప్రణాళిక సిద్ధం చేసింది. 12 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా మొదలై, ఉపాధి హామీ కింద ఆర్థిక సహాయం అందిస్తారు. ఎకరాకు రూ.4.50 లక్షల వరకు ఆదాయం, ఐదేళ్లపాటు దిగుబడితో రైతులకు భరోసా కల్పిస్తుంది. ఈ పథకానికి సంబంధించి పూర్తి వివరాలు ఇవే..%ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైతులకు బంపరాఫర్ ప్రకటించింది.. మునగ సాగును ప్రోత్సహించనుంది. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఈ పంటను రైతులకు ఆదాయ వనరుగా మార్చడానికి ప్రణాళిక సిద్ధం చేసింది. ఈ పథకాన్ని డ్వాక్రా సంఘాల్లోని మహిళా రైతుల ద్వారా అమలు చేయనున్నారు. ఈ పథకాన్ని మొదటగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో తొలి దశలో 12 జిల్లాల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ సాగును చేపడతారు. తర్వాత మిగిలిన జిల్లాలకు విస్తరిస్తారు. ఇప్పటికే 2,177 మంది రైతులు 1,814 ఎకరాల్లో మునగ సాగు చేయడానికి ముందుకు వచ్చారు. ఉపాధి హామీ పథకం కింద రెండేళ్లపాటు రూ.1.49 లక్షల వరకు ఆర్థిక సహాయం అందిస్తారు. 25 సెంట్ల నుంచి గరిష్ఠంగా ఒక హెక్టారు వరకు సాగు చేసే రైతులకు ప్రోత్సాహం లభిస్తుంది.తమిళనాడులోని పెరియకులం ఉద్యాన విశ్వవిద్యాలయం సిఫార్సు చేసిన పీకేఎం రకం మునగ విత్తనం నాణ్యతను సెర్ప్ అధికారులు పరిశీలించి, రాష్ట్రంలోని రైతులకు సూచిస్తున్నారు. ఈ విత్తనం ద్వారా సాగు చేసిన పంట నాణ్యతను గుర్తించిన అధికారులు, ఎకరాకు 4 వేల విత్తనాలు నాటాలని, రైతులే కొనుగోలు చేయాలని తెలిపారు. అందుకే ఈ విత్తనాన్ని మన రాష్ట్రంలోని రైతులకు కూడా పరిచయం చేయాలని నిర్ణయించుకున్నారు. మన రాష్ట్రంలోని రైతులు కూడా ఈ విత్తనాన్ని వాడి మంచి దిగుబడి పొందాలని సూచిస్తున్నారు. ఈ పెరియకులం విత్తనం ధర కిలో రూ.3,500 కాగా.. కిలోకి సుమారు 4 వేల విత్తనాలు వస్తాయంటున్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా మునగ సాగును ప్రోత్సహిస్తున్నారు. ఈ పథకం కింద గుంతలు తీయడం, విత్తనాలు నాటడం, నీళ్లు పెట్టడం, మొక్కల పర్యవేక్షణ వంటి పనులకు డబ్బులు చెల్లిస్తారు. 25 సెంట్ల నుంచి ఎకరం వరకు మునగ మొక్కలు పెంచవచ్చు. నాలుగు నెలల్లోనే కోతకు వచ్చే మునగ ఆకు పంట ద్వారా ఎకరానికి ఏడాదికి రూ.4.50 లక్షల వరకు ఆదాయం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఒకసారి నాటితే ఐదేళ్లపాటు దిగుబడి వస్తుంది. రైతులు తమకున్న భూమిని బట్టి 25 సెంట్లు (1000 మొక్కలు), 50 సెంట్లు (2 వేల మొక్కలు), 75 సెంట్లు (3 వేల మొక్కలు), లేదా ఎకరం (4 వేల మొక్కలు) విస్తీర్ణంలో మునగ మొక్కలను పెంచుకోవచ్చు.డ్వాక్రా మహిళలు మునగ సాగును కుటుంబ యూనిట్‌గా చేపడుతున్నారు. దీనికోసం సెర్ప్ సంస్థ ప్రాసెసింగ్ ప్లాంట్ల ఏర్పాటుకు రుణాలు మంజూరు చేయనుంది. యూనిట్ వ్యయాన్ని బట్టి రూ.10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తంలో రుణాలు అందిస్తారు. ఇప్పటికే కొంతమంది రైతులకు పెరియకులం తీసుకెళ్లి సాగు తీరును వివరించారు. ఇప్పటికే, కొంతమంది రైతులకు పెరియకులం అనే ప్రాంతానికి తీసుకెళ్లి, అక్కడ మునగ సాగు ఎలా చేస్తున్నారో వివరించారు. పంట చేతికొచ్చాక, రైతులు తమ ఉత్పత్తులను అమ్ముకోవడానికి ఇబ్బంది పడకుండా అధికారులు చొరవ తీసుకుంటున్నారు. ఎక్కువ మొత్తంలో మునగను కొనుగోలు చేసేలా కొన్ని ప్రైవేటు సంస్థలతో ఒప్పందాలు కూడా కుదుర్చుకోనున్నారు. ఇప్పటికే కొన్ని సంస్థలు కొనుగోలుకు ముందుకు వచ్చాయి.

# ఏపీలో ఇదేం విచిత్రం.. నవంబర్‌లో తాటి ముంజలు అమ్మేస్తున్నారు, కారణం తెలిస్తే!



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లో అసాధారణ పరిణామం చోటుచేసుకుంది. ఎండాకాలంలో రావాల్సిన తాటి ముంజలు నాలుగు నెలల ముందు గానే, నవంబర్‌లోనే రోడ్లపై దర్శనమిస్తున్నాయి. విశాఖపట్నంలో ఈ దృశ్యం కనిపించడంతో ప్రజలు ఆశ్చర్యపోతున్నారు. తోటల్లో ముందుగా కాసే పైరుకాపు ఉత్పత్తుల వల్లే ఇలా జరుగుతోందని కొందరు చెబుతున్నారు. గతేడాది కూడా డిసెంబర్ నెలలో తాటి ముంజలు, మామిడి పండ్లు విక్రయించారు. ఈ ఏడాది కూడా డిసెంబర్ నెలలో మామిడి పండ్లు వస్తాయని భావిస్తున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఓ విచిత్రం కనిపిస్తోంది. ఎప్పుడో ఎండాకాలంలో, అది కూడా మార్చి, ఏప్రిల్ నెలలో కనిపించే తాటి ముంజలు ముందుగానే వచ్చేశాయి. నాలుగు నెలలు ముందుగానే రోడ్లపై కనిపిస్తున్నాయి. విచిత్రంగా నవంబర్ నెలలోనే తాటి ముంజలు అందుబాటులోకి రావడం ఇప్పుడు హాట్‌టాపిక్ అవుతోంది. తాటి ముంజలు రోడ్ల పక్కన ఉంచి కొంతమంది విక్రయిస్తున్నారు. విశాఖపట్నంలోని పలు ప్రాంతాల్లో ఈ విచిత్రమైన సన్నివేశం కనిపించింది.. ఇదంతా చూసి కొందరు షాకవుతున్నారు. జనాలు కూడా తాటి ముంజల్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రతి ఏటా ఎండాకాలంలో ఏప్రిల్ నెలలో తాటి ముంజల సీజన్ మొదలవుతుంది. ఎండ తీవ్రతను నుంచి ఉపశమనం కోసం జనాలు తాటి ముంజల్ని తింటుంటారు. కానీ ఇప్పుడు రోడ్ల పక్కన నవంబర్‌లోనే తాటి ముంజలు కనిపిస్తున్నాయి. విశాఖపట్నంలోని భీమిలి బీచ్ రోడ్డులో సీతకొండ దగ్గర తాటి ముంజల్ని విక్రయిస్తున్నారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం ప్రాంతాల నుంచి వీటిని తీసుకొచ్చి ఇక్కడ అమ్ముతున్నారు. ఆ వ్యక్తి డజను తాటి ముంజలు రూ.100 చొప్పున విక్రయించారు. జనాలు కూడా తాటి ముంజల్ని కొనుగోలు చేస్తున్నారు. అయితే కొందరు మాత్రం నవంబర్‌లో తాటి ముంజలు ఏంటని చర్చించుకుంటున్నారు.గతేడాది డిసెంబర్ నెలలోనే తాటి ముంజలతో పాటుగా మామిడి కాయలు కూడా విక్రయించారు. విజయవాడలో కొందరు తాటి ముంజలు, మామిడి పండ్లను అమ్మారు. అయితే ఇలా నవంబర్, డిసెంబర్ నెలలోనే తాటి ముంజలు, మామిడి పండ్ల దిగుబడి ఎలా వచ్చిందని అక్కడ విక్రయిస్తున్నవారిని ఆరా తీశారు. వీటిని పైరుకాపు ఉత్పత్తులని అంటారట.. తోటలోని వందల చెట్లలో కొన్ని ఇలా ముందే కాయలు కాస్తాయట. వీటిని తీసుకొచ్చి ఇలా విక్రయిస్తున్నారు.. అందకే నాలుగు నెలలు ముందుగానే ఈ సీజన్ ప్రారంభమైంది.ఏపీలో ఇలా తాటి ముంజల్ని తీసుకొచ్చి రోడ్డు పక్కన అమ్మేస్తున్నారు కొందరు వ్యక్తులు. మామిడి పండ్ల విషయానికి వస్తే.. మామిడి పండ్ల దిగుబడి మార్చి నెల నుంచి మొదలవుతుంది. అలా మామిడి పండ్ల సీజన్ ఆగస్టు నెల వరకు కొనసాగుతుంది.. ఆ తర్వాత వచ్చే మామిడి పండ్ల కాపును పునారస అంటారు.. ఈ పండ్లను తినరు పచ్చడి కోసం ఉపయోగిస్తారు. ఈ కాయలు ఏడాది పొడవునా లభిస్తాయట. మొత్తం మీద ఎండాకాలంలో రావాల్సిన తాటి ముంజలు నాలుగు నెలలు ముందుగానే రావడం ఆసక్తికరంగా మారింది. అయితే ఈ ఏడాది కూడా డిసెంబర్‌లో మామిడి కాయలు మార్కెట్‌లోకి వస్తాయనే చర్చ క్షూడా జరుగుతోంది. పైరు కాపు ఉత్పత్తులు రాగానే మామిడి పళ్లు కూడా విక్రయించే అవకాశం ఉంది అంటున్నారు.

# కొత్తగా రెండు వరుసల రైల్వే లైన్‌లు.. ఈ రూట్‌లలో రూ.5వేల కోట్లతో, బెంగళూరు త్వరగా వెళ్లొచ్చు



అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే ప్రయాణం ఇకపై మరింత సులభతరం కానుంది! కేంద్రం అత్యవసరంగా రెండు కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గుంతకల్లు డివిజన్‌లో యుద్ధ ప్రాతిపదికన సర్వే పూర్తి చేసి, సుమారు 5 వేల కోట్ల వ్యయంతో ఈ పనులు చేపట్టనున్నారు. దీంతో ప్రయాణికుల, సరుకు రవాణా రైళ్లకు వేర్వేరు మార్గాలు అందుబాటులోకి వచ్చి, ప్రయాణం వేగవంతం కానుంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రెండు కొత్త రైల్వే లైన్ల నిర్మాణాన్ని కేంద్రం అత్యవసర పనుల జాబితాలో చేర్చింది. ఈ ప్రాజెక్టుల కోసం యుద్ధ ప్రాతిపదికన సర్వే పూర్తి చేసి నివేదిక పంపాలని ఆదేశించింది. కేంద్రం ఆదేశాల మేరకు, గుంతకల్లు డివిజన్ అధికారులు వెంటనే రంగంలోకి దిగి, రెండు కొత్త రైల్వే లైన్ల నిర్మాణానికి అవసరమైన సర్వేను చేపట్టారు. ఈ సర్వేను అత్యంత వేగంగా పూర్తి చేసి, దాని నివేదికను రైల్వే బోర్డుకు పంపించారు. ఈ నివేదికలో, కొత్త లైన్ల నిర్మాణానికి అయ్యే అంచనా వ్యయాన్ని కూడా పొందుపరిచారు. ఈ ప్రాజెక్టుల కోసం సుమారు రూ.5 వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు తమ నివేదికలో పేర్కొన్నారు. ఈ నిధుల కేటాయింపుపై త్వరలో నిర్ణయం వెలువడే అవకాశం ఉంది. ఈ కొత్త రైల్వే లైన్ల నిర్మాణం పూర్తయితే.. ఆంధ్రప్రదేశ్‌లో రైల్వే రవాణా మరింత మెరుగుపడుతుందని చెబుతున్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ఈ రైల్వే లైన్ల విస్తరణ పనులు చేపట్టేందుకు ఇంజినీర్లు సర్వే నిర్వహించారు. గుంతకల్లు-వాడి, గుంతకల్లు-రేణిగుంట, గుంతకల్లు-బళ్లారి మార్గాల్లో ప్రస్తుతం ఉన్న రెండు లైన్లకు సమాంతరంగా మరో రెండు లైన్లను నిర్మించాలని ప్లాన్ చేస్తున్నారు. దీనివల్ల ప్రయాణికుల రైళ్లు, సరుకు రవాణా చేసే గూడ్సు రైళ్లకు వేర్వేరు మార్గాలు అందుబాటులోకి వస్తాయి. ఈ సర్వేను గేజ్‌కన్వర్షన్ (నిర్మాణాలు) డిప్యూటీ చీఫ్ ఇంజినీరు కార్యాలయానికి చెందిన ఇంజినీర్లు చేపట్టారు. ఈ విస్తరణ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. సరుకు రవాణా వేగవంతం అవుతుంది. ఖనిజాల రవాణా కూడా మెరుగుపడుతుంది. ఈ పనులు పూర్తయితే గుంతకల్లు డివిజన్‌లో రైల్వే వ్యవస్థ మరింత బలోపేతం అవుతుంది. అనుమతులు అందిన వెంటనే టెండర్ల ప్రక్రియను ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.ప్రస్తుతం గుంతకల్లు-వాడి మధ్య 228.32 కి.మీ., గుంతకల్లు-రేణిగుంట మధ్య 305.24 కి.మీ., గుంతకల్లు-బళ్లారి మధ్య 48.66 కి.మీ. పొడవునా రెండు రైలు లైన్లు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. ఈ పరిమిత లైన్ల వల్ల ప్రయాణికుల రైళ్లు, గూడ్సు (సరుకు రవాణా రైళ్లు) సకాలంలో గమ్యస్థానాలకు చేరడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికే రైల్వే బోర్డు ఈ అదనపు లైన్ల నిర్మాణానికి సిద్ధమైంది. ఈ విస్తరణ పనులు పూర్తయితే, రైళ్ల రాకపోకలు సులభతరం అవుతాయి. ప్రయాణికులకు మెరుగైన సేవలు అందుతాయి. గూడ్సు రవాణా కూడా వేగవంతం అవుతుంది. ఈ రైల్వే లైన్లతో కర్ణాటక, బెంగళూరుకు త్వరగా వెళ్లొచ్చు. ఇటు కర్ణాటక వైపు నుంచి తిరుపతి వెళ్లే ప్రయాణికులకు కూడా సౌకర్యంగా ఉంటుంది. అనంతపురం నుంచి కర్ణాటకకు కనెక్టివిటీ కూడా పెరుగుతుంది అంటున్నారు.

# తిరుమలలో పట్ట పగలే ఇదేం దరిద్రపు పని..



అమరావతి : తిరుమల మెట్ల మార్గంలో టీటీడీ సిబ్బంది మాంసాహారం తినడం భక్తులకు ఆగ్రహం తెప్పించింది. ఈ ఘటనపై ఫిర్యాదు చేస్తామని భక్తులు హెచ్చరించగా, సిబ్బంది బెదిరించినట్లు ఆరోపణలున్నాయి. ఈ అపచారంపై టీటీడీ అధికారులు స్పందించారు. మాంసాహారం తిన్న ఇద్దరు ఉద్యోగులపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటుగా ఉద్యోగాల నుంచి తొలగించినట్లు తెలిపారు. మరోవైపు, తిరుచానూరులో కార్తీక బ్రహ్మోత్సవాల నేపథ్యంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించను న్నారు. తిరుమలలో మరోసారి అపచారం జరిగింది. పరమ పవిత్రమైన కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి పాదాల చెంత మెట్ల మార్గంలో మాంసాహార భోజనం తింటున్న టీటీడీ సిబ్బంది వ్యవహారం బయటపడింది. టీటీడీ కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు మెట్లమార్గంలో ఒకచోట కూర్చొని భోజనం చేస్తున్నారు.. వారి లంచ్ బాక్సుల్లో తీసుకొచ్చిన మాంసాహార భోజనం తింటున్నారు. ఈ విషయాన్ని అటువైపుగా వెళుతున్న భక్తులు కొందరు గుర్తించారు.. పవిత్రమైన తిరుమల చెంత మాంసాహారం ఎందుకు తింటున్నారని ప్రశ్నించారు. శ్రీవారి భక్తులు ఈ అంశంపై వెంటనే టీటీడీకి ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.. ఈ తతంగాన్ని వీడియో తీశారు. అయితే శ్రీవారి భక్తులని కూడా టీటీడీ సిబ్బంది బెదిరించినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ వీడియోలో భక్తులు ప్రశ్నించిన సమయంలో ఊరి నుంచి తెచ్చారంటూ సిబ్బంది సమాధానం ఇచ్చారు. ఎవరు తెచ్చినా ఇలా తినడం తప్పు కదా అంటూ ప్రశ్నించారు. 'తిరుమలలో మరోసారి మహాపచారం. పరమ పవిత్రమైన శ్రీవారి పాదాల చెంత.. మెట్ల మార్గంలో మాంసాహార భోజనం తింటున్న టీటీడీ సిబ్బంది. ఏంటి ఈ అపచార పనులు అని ప్రశ్నించిన శ్రీవారి భక్తులని బెదిరించిన టీటీడీ సిబ్బంది. టీటీడీ విజిలెన్స్ విభాగం నిద్రపోతోందా? ఇదేనా దేవాలయాల్ని ప్రక్షాళన చేయడమంటే ఇదేనా.. టీటీడీ విజిలెన్స్ విభాగం నిద్రపోతోందా? ఇదేనా దేవాలయాల్ని ప్రక్షాళన చేయడమంటే' అంటూ వైఎస్సార్‌సీపీ కూడా వీడియోను ట్వీట్ చేసింది. మాంసాహారం తిన్న పారిశుద్ధ్య కార్మికులపై టీటీడీ హెల్త్ డిపార్ట్‌మెంట్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా తిరుమలలో మాంసాహారం బయటపడిన సందర్భాలు ఉన్నాయి. తాజాగా మరో ఘటన జరగడం సంచలనంగా మారింది. ఈ అంశంపై టీటీడీ స్పందించింది.. 'టీటీడీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది రామస్వామి , సరసమ్మలు ఆదివారం రోజు అలిపిరి దగ్గర మాంసాహారం తినినట్లు మా దృష్టికి వచ్చింది. అందుకే రామస్వామి , సరసమ్మ అనే ఇద్దరు సిబ్బందిపై తిరుమల టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాము. అలాగే సదరు ఇద్దరిని ఉద్యోగాల నుంచి తొలగించాము' అని తెలిపారు 'నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు జరగనున్న తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి వార్షిక కార్తీక బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని నవంబరు 11వ తేది మంగళవారం నాడు ఆలయంలో కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించనున్నారు. ఉదయం సుప్రభాతంతో అమ్మవారిని మేల్కొలిపి సహస్రనామార్చాన, శుద్ధి నిర్వహించనున్నారు. అనంతరం ఉదయం 6.30 నుండి 9 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరగనుంది. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అని వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేస్తారు. అనంతరం భక్తులను ఉదయం 9.30 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతిస్తారు. బ్రహ్మోత్సవాల కారణంగా నవంబరు 11న, నవంబరు 17 నుంచి 25వ తేదీ వరకు అన్ని ఆర్జిత సేవలను రద్దు చేశారు' అని టీటీడీ తెలిపింది.

# Trump's Tariff Gambit on India Sparks Global Realignments

As India recalibrates ties with Russia and deepens engagement with China and BRICS partners, Washington's punitive measures risk straining a strategic partnership decades in the making while reshaping the balance of global powerDonald Trump's 30th July announcement of 25 per cent tariff on imports from India following New Delhi's stubborn stand of not opening agriculture, dairy and shrimp markets for US export during five rounds of free trade talk has changed the world order. Later on 6th August additional penalty of 25 per cent was imposed on India for its energy and arms purchase from Russia. The additional tariff was to be effective from 27th August. US Vice President JD Vance recently indicated that the additional tariff can be rolled back if Russia Ukraine conflict comes to an end.With an eye on piece Nobel Prize, Trump initiated to end the war and held a bilateral meeting on 15th August with Russian President Vladimir Putin at Alaska. Three days later, he held discussions with Vlodomeer Zelenskey Ukrainian President and other European leaders namely British PM, French President, German Chancellor, Italian PM, NATO Chief and EU Chief.Russia's demand was the territorial control on Donbas region (90% is already under their occupation), ruling out Ukraine's entry to NATO as well as no deployment of foreign forces in Ukraine. European leaders were concerned about the security of Ukraine. Trump agreed to sell arms to EU, which can be security guarantee for Ukraine and also accepted to purchase drones manufactured in Ukraine. Zelensky was asked to hold a bilateral talk with Putin and work out the terms of the ceasefire to end the war. The bilateral talk between the two is still not in the sight, and thus rolling back 25 per cent penalty/ sanctions appears to be farfetched. Imposing tariff is not within the powers of the President, it is to be done by US Congress. Yet, he has invoked emergency power, citing poor health of the economy. Current account deficit in US is all time high, and the treasury does not have money to pay for the bonds that are maturing. Unlike his first term, the Secretaries and Aides do not give advise against his wishes. On the contrary, they amplify whatever he says. The relationship between India and US has grown from scratch. In twenty five years it has grown from strength to strength and has reached a level of significant partnership. None in US administration told Trump that India is a strategic partner, and singling it out will strain the relationship. Trump's trade counselor Peter Navarro has supported the penalty and accused India of "profiteering from transaction relating to purchase of Russian oil, which is perpetuating the war in Ukraine". He adds that the money India gets from its export to America is used for buying Russian oil, which is processed in refineries and sold to EU for profit.He further says that Russia uses the money to manufacture arms and kill Ukrainians, and American tax payers have to provide more aid and defense equipments to Ukraine. Navarro however conceded that America cannot crack down on China's oil purchase owing to Beijing's leverage to Washington. There was no sanction imposed on Russian oil after the war broke out, only a price cap was fixed and US encouraged India to buy Russian oil to augment the supply and to keep prices within limit. India has not violated any sanction. Navarro has no answer to this. Treasury Secretary Scott Bessent also supported tariff on India in public. He said that Russia's economy is war economy, as 20 per cent of its GDP is on account of defense manufacturing and also has 20 per cent inflation. He added that while China's oil purchase from Russia has grown from 13 per cent in 2022 to current 16 per cent, India in the same period has grown from less than 1 per cent to current 42 per cent. Further, India has made a profit of $16 billion by selling the oil after refining to EU.None in US administration has answered the basic questions; like who is the biggest purchaser of Russian oil? It is China, not India and even Turkey is close behind. Who is the biggest purchaser of Russian LNG; it is EU not India. Are China, Turkey and EU not funding Russia to fight war? America is also importing Uranium, Palladium and fertiliser from Russia. During Alaska summit, Putin has admitted that trade between US and Russia has gone up by 20 per cent since Trump was inaugurated in January. Is American import not funding Russia to enable them to continue the current war? What leverage does China have on Washington? Supply of rare earth magnets, without which American research in Space, defense, fighter aircrafts and several advance technologies suffered. When china imposed restriction on rare earth export, envoys from both countries were asked to rush in and Trump announced a visit to Beijing for bilateral with President Xi Jinping.Consequently, America-China trade negotiations started in Stockholm. China is paying only 30 per cent tariff on American imports and free trade agreement between the two is still under negotiation, twice though the time limit for the negotiation is extended by 90 days each time. Trump has also imposed 50 per cent tariff on Brazil, accusing its President Lula da Silva for putting ex President Jair Bolsonaro in jail and not ensuring a proper trial for him. Earlier on the occasion of the BRICS summit, Trump cautioned member countries not to dedollarize their trade lest they will be charged 100 per cent tariff. Angered by the move Lula talked to Indian PM Modi advising him to stand firm to deal with tariff issue. India is next BRICS President in 2026 and French President Macron has congratulated Modi for its success. China has invited Modi for SCO summit in Tianjin and Indian PM has accepted to attend. Amid Trump's trade tariff on India, Chinese Foreign Minister visited New Delhi recently and held bilateral with his counterpart. China has announced lifting export restrictions on fertilisers, rare earth products, and boring machinery. Both countries have also agreed to resume border trade, restart direct flight, expand kailash mansarovar yatra, and relax VISAs. China criticized Trump's tariff move from Indian soil and its New Delhi ambassador Xu observed, "Silence emboldens bully". Indian foreign Minister Dr S Jaishankar attended India-Russia inter-Governmental Commission on trade, Economic, Scientific, Technological and Cultural Cooperation (IRIGC-TEC). Two countries resolved to address tariff and non-tariff trade barriers, promoting connectivity and effecting payment mechanism smoothly. They revised to achieve a bilateral trade target of $100 billion by 2030. India's trade deficit of $59 billion with Russia is on account of energy import.Both countries agreed to narrow the gap. Since the war broke out in 2022, India's advantage of $15 per barrel has shrunk to $3 per barrel and Indian Oil companies were reluctant to place further order. Russia has announced 5 per cent rebate on oil sale, and Indian companies now have placed huge orders. Country is only looking for national interest in trades and nothing else.There is no geopolitics in it. PM in his Independence Day address from Red Fort has stressed to ease GST slabs for people's welfare and for MSMEs to cut on their cost of production and to remain competitive. He again stressed for Atamnirbhar Bharat. Indian Commerce Minister Piyush Goyal, while speaking at Economic Times World Leaders Forum said that Government is looking to create more domestic demands for sectors hit by US tariffs, including through GST cuts in labor intensive industries such as food processing and textiles.Neither Indian PM nor any Minister has given statements that strain the relationship with US. Positive observations are made by Ministers that US is an important partner and the issue of tariff is addressed with an open mind and positive outlook and Indo-US relationship is very consequential and very important for both countries.

# When patriarchy rules, gender equality is a far cry

Just days after the shocking death of a woman in Greater Noida allegedly set ablaze by her husband over dowry dispute, comes the news of a lecturer from Jodhpur succumbing to her burn injuries after she took her own life for similar reasons. She left a note saying she could not take any more of the harassment for dowry from her marital family. Her decision to set her minor daughter on fire along with her is indicative of her distress and despair.These horrific dowry death cases are neither random nor isolated. According to the latest National Crime Record Bureau data (2022), 6,450 dowry deaths were registered across India. In 2024, over 4,383 cases constituting 17 per cent of the total complaints received by the National Commission for Women (NCW) were related to dowry harassment and: 292 cases to dowry deaths. Cases reported in the last six months from different parts of the country underscore the impunity with which women continue to be killed at will when dowry is seen to be lower than desired by the groom or his family.In Uttar Pradesh, a woman died after a hot iron was pressed against parts of her body for not bringing enough dowry. In Punjab, dowry



harassment led a young bride to end her life. Investigations into the case of a 23-year-old software engineer in Karnataka initially reported to have died from a fall, revealed she had been murdered for lack of dowry. In Kerala, venomous snakes were used by the husband to murder the wife to take sole control of their property. In Tamil Nadu, a 27-year-old woman died by suicide in her car just three months after her marriage. In the audio messages she sent to her father before consuming poison, she said she could not bear the torture any longer. Despite the physical and mental abuse, women are compelled to adjust and continue living in their matrimonial homes because they have been conditioned to think it is 'the right thing to do'. Parents succumb to societal pressure and fear of social stigma. This lack of family support closes all doors for the women and knowing she has nowhere to go, emboldens her marital family to continue the violence. Despite dowry being prohibited by law, gender inequality, low value of women and belief that girls are a burden, perpetuates this widespread gendered practice. The practice of dowry not only affects women after marriage, it also impacts them before they are born. The financial implication of dowry given at the girl's marriage has led many to opt for sex selective abortions. A majority of states in the country continue to have skewed sex ratio in favour of boys with sex selective abortions preventing the birth of millions of unwanted girls. In fact, according to a NCW report, dowry deaths are higher in districts with skewed sex ratios. Despite the Pre-Conception and Pre-Natal Diagnostic Technique s Act, 1994, enacted to stop the practice of female foeticide and restore gender balance, boys continue to outnumber girls. The sex ratio at birth even in the national capital Delhi, recorded a decline for three successive years as per the 2023 annual report on registration of births and deaths. If they are lucky to be born, families start saving resources for the inevitability of dowry. A recent study of the gender implication of dowry and women's health in India has found increased dowry prevalence to be associated with increased poor self-rated health for women. It states that dowry prevalence can erode women's health by diminishing their status. In addition to eroding health through psychosocial mechanisms, women's lower status affects her health by creating barriers to accessing health care. Unsurprisingly, India is ranked 131st out of 148 countries in the 2025 Global Gender Gap report. Not only is India down by three positions from 2024, it is lagging way behind neighbours Bangladesh, Bhutan, Nepal and Sri Lanka. India has committed to deliver on all the 17 Sustainable Development Goals by 2030 including. SDG 3 and SDG 5 (gender equality).With just 64 months left to fulfil its promise, time is running out for women.

# India, Russia, China: The New World Matrix Under Construction

As the world navigates a period of intense geopolitical flux, two cataclysmic disruptions in the early 21st century have fundamentally reset the trajectory of global affairs: The COVID-19 pandemic, which paralysed systems and shook globalisation to its core, and the Russia-Ukraine conflict, which reintroduced large-scale war to Europe and has fractured long-standing alignments.These twin shocks did not just disturb the old-world order — they triggered a systemic reset globally. What we are witnessing is more than a drift toward multipolarity or a Cold War redux. It marks the dawn of what I call the New-Muco Era-an era in which a New World Matrix is Under Construction.This is a renovation — and — restart phase, where traditional institutions like the UN and WTO show signs of erosion, and sovereignty is reasserting itself over globalisation across sectors like semiconductors, AI, and energy. The dollar, though still dominant, is being cautiously counterbalanced. At the heart of this transition is a quieter revolution-optopolitics, or the battle of perceptions. In today's world, influence flows as much through screens and algorithms as through treaties and tanks.

India's Moment: From Participant to Architect

India now stands at a rare inflection point — not as a disruptor, but as a potential co-architect of the next global order. It is one of the few nations that enjoys credibility across both East and West, the trust of the Global South, and the civilisational depth to shape, not just survive — the new matrix.Its G20 leadership, legacy of Gandhi, democratic institutions, and digital innovations like UPI and Aadhaar highlight India's capacity to deliver at scale. But to seize the moment, India must shift from reactive diplomacy to proactive system design — helping construct new global frameworks across trade, finance, tech governance, and people-to-people exchange across cultures.

Five areas demand immediate focus:

Creating digital currency corridors with trusted partners to reduce dollar dependence.

Co-authoring tech standards in AI, quantum, and data governance.

Leading South-South cooperation in climate, health, and education.

Embedding itself in resilient, diversified supply chains.

Building narrative capital — global storytelling that projects India's values and vision.

India must also scale up its optopolitics and strategic imagination — by investing in think tanks, knowledge diplomacy, and intellectual capital that can shape international discourse from a position of confidence.China is not merely reforming the global order-it is constructing parallel architectures. From the Belt and Road Initiative to the Digital Yuan, to its agenda — setting in the SCO and BRICS, Beijing is creating a system with Chinese characteristics, challenging existing frameworks on its own terms.For India, China is both a strategic competitor and a necessary counterpart. Long-standing tensions remain, particularly over Himalayan border disputes, Indo-Pacific dominance, and tech rivalry in AI and telecommunications. At the same time, both countries share tactical space in platforms like BRICS, the SCO, and the G20. Moreover, China remains one of India's largest trading partners, reflecting mutual interdependence. Navigating this duality demands clarity and composure. India must resist China's hegemonic templates while asserting its own vision — not by isolation, but through constructive engagement and regional leadership.Post-Ukraine, Russia has pivoted eastward, deepening ties across Asia, Africa, and Latin America. It is actively promoting de-dollarisation through mechanisms like SPFS and MIR, positioning itself as a disruptor with enduring ambitions, even if diminished as a classical superpower.For India, Russia remains a vital-and historically trusted-partner. The Indo-Soviet relationship during the Cold War was foundational to India's industrial, strategic, and diplomatic evolution. That legacy still resonates.

Energy security - via long-term oil, gas, and nuclear agreements.

Defense and space collaboration - including the S-400 system and joint production of submarines and aircraft.

Strategic flexibility - serving as a buffer against binary global alignments.

However, Russia's increasing dependence on China introduces new complexities. India must engage Moscow with calibrated realism - preserving historical ties, but ensuring the relationship remains independent of China's growing shadow.The U.S. remains the most powerful global actor, but its posture has shifted from building the global order to defending it, and to promoting an America-centric, Western dominated world. Its strategic focus is now also on containing China's rise - militarily, technologically, and economically.For India, this presents both opportunity and risk. The United States remains a vital partner - in defense cooperation, advanced technology ecosystems, and strategic alignment across the Indo-Pacific, particularly through the Quad. However, rising trade tensions and shifting U.S. priorities could strain medium- to long-term bilateral relations. India must tread with strategic care: deepening collaboration where interests align, while firmly resisting any role as a junior partner in a containment strategy that could compromise its autonomy or strain relations with other key global actors.Instead, India should position itself as a sovereign peer - advancing shared interests while preserving autonomy in areas like digital regulation, trade policy, and South-South diplomacy. The partnership must evolve from one of alignment to one of co-authorship - allowing space for constructive disagreement and mutual respect.India's strategic identity must now transcend the role of "balancer" among great powers. It must become a builder - one that offers frameworks, ideas, and institutions rooted in sovereignty, pluralism, and pragmatic modernity.Engaging seriously with forums like BRICS, SCO, the G20, and the still-notional "IRC" (India-Russia-China) trilateral - a term India can champion to shift the narrative center and avoid being a silent participant in the older "RIC" nomenclature.

Driving global conversations on future tech, climate equity, and inclusive development.

Investing in institutional innovation and global education.

Asserting narrative leadership that reflects India's ethos and ambitions.

The world is not waiting. The scaffolding of a new global matrix is already rising. In this New-Muco Era, India's task is clear: not just to rise - but to help the world rise with it.Robinder Sachdev is the president of The Imagindia Institute, and author of Trumpotopia: A Guidebook to Decode Donald Trump-and the Culture of America-With Tips for World Leaders (July 2025).

# Rahul Gandhi's Delusion: When Electoral Defeats Become Institutional Conspiracies


When a child fails in an exam, he either accepts his mistakes and learns from them, or he starts blaming the question paper, the teacher, or even the pen. Sadly, Rahul Gandhi has chosen the latter approach as his political philosophy, turning his electoral failures into full-blown institutional blame games. Having presided over the Congress party's staggering decline with over 90 electoral defeats, the Gandhi scion has never paused for introspection. His preferred coping mechanism is to question the integrity of India's democratic institutions. First it was the EVMs; now, with the Special Intensive Revision (SIR) exercise underway in Bihar, the target is the Election Commission of India (ECI). The pattern is all too familiar. When the Congress wins elections, like it did in Himachal Pradesh, Karnataka, or Telangana, the EVMs are flawless. But when it suffers crushing defeats, the same machines suddenly become suspicious. These charges of electoral manipulation come with selective amnesia. Even his own IND Alliance partner, Jammu & Kashmir Chief Minister Omar Abdullah, criticised this hypocrisy, stating: "EVMs can't be the problem only when you lose elections." This one line exposes the shallow convenience with which the Congress shifts the goalposts to suit its narrative.Now, that the EVM narrative has collapsed under the weight of facts, the Congress leader has turned his ire towards the Election Commission. Ironically, the target of his new outburst, the SIR exercise, is not only legitimate, but was designed to strengthen the integrity of voter rolls, something all political parties should welcome. His recent press conference raised alarm over "mass deletion and addition of voters" in Bihar and Maharashtra. But this is precisely what SIR is supposed to do — identify, investigate, and remove invalid or duplicate entries, ensuring a clean electoral roll. The ECI has made the process transparent, consultative, and data-driven. The SIR audit is conducted with the help of Booth Level Officers (BLOs), field verification, and cooperation from all stakeholders. Yet, Gandhi seems confused and uncertain whether he supports the cleaning up of electoral rolls or wants to halt the process altogether. His contradiction was glaring: he ended up endorsing the SIR process while attacking it in the same breath. This is typical of his ideological confusion and policy immaturity.




Let's examine the numbers and claims made by the Congress MP and his team.

He claimed voter roll changes in Bihar and Maharashtra are abnormal. The reality is that in Maharashtra, the voter list grew by 3.7 per cent in 2024, consistent with national averages and similar trends under Congress-led governments in the past. For instance, under the UPA (2008-2012), the average annual growth in voter rolls was 4.1 per cent. He further questioned why the BJP was not facing anti-incumbency and insinuated that it must be rigging elections. Again, the logic is flawed. The Congress won national elections consecutively from 1952 to 1977, 1980-89, 2004-2014-did the BJP then allege that Congress won due to voter fraud? Public mandates are not governed by one person's whims.The Congress leader then argued that only BJP strongholds show suspicious voter additions. This too is misleading. Duplicate votes were found even in Rae Bareli and Wayanad, both strongholds of the Gandhi family. The problem, when it existed, was systemic, not partisan. But Gandhi has a selective lens.Perhaps the most damning revelation is that the Congress MP refused to file a formal complaint under oath to the Election Commission. Under Section 31 of the Representation of the People Act, 1950, and Section 227 of the Bharatiya Nyaya Sanhita, 2023, giving false evidence or making a false declaration under oath is a punishable offence that may result in imprisonment. These provisions exist to ensure that democratic allegations are not reduced to casual slander. This legal obligation makes his evasion more telling. The answer is clear — he knows that making false or frivolous accusations under oath is a crime. Having been reprimanded multiple times by the Supreme Court for his slander, incorrect and immature statements, he now fears being legally cornered.In reality, the Congress leader's most bitter pill and root cause of frustration is that India is not buying what the Congress is selling. The narrative of defeat is not due to manipulation, but due to misalignment with the aspirations of New India.Today's youth want growth, national pride, security, and technological progress. In contrast, the Congress party has aligned itself with anti-national voices, questioned the valour of the Indian Army, and associated with radical elements that vilify India's cultural and spiritual ethos. This is not just a political disconnect-it's a civilisational chasm.While Gandhi indulges in conspiracies and courtroom escapism, Prime Minister Narendra Modi has chosen to win the hearts of India's voters through relentless hard work and delivery on promises. Modi Ji's leadership has elevated India to the status of the fourth-largest economy in the world, driven by structural reforms and a clear vision for a self-reliant future. Initiatives like Atmanirbhar Bharat, the Jal Jeevan Mission, housing for four crore poor families, and debt relief schemes for farmers and small borrowers reflect a governance model rooted in compassion, accountability, and scale. BJP's electoral victories are not built on conspiracies or manufactured grievances — they are built on understanding the heartbeat of ambitious, aspirational India. While others blame EVMs and voter lists, Modi connects with the people, listening, delivering, and transforming lives at the grassroots. This is the difference between a party that leads and a party that laments. The Modi Government believes in reforming the system, not ridiculing it when it doesn't deliver personal victories.The SIR exercise is a testament to the Election Commission's commitment to fair elections. But the Congress MP, unable to digest repeated rejection by voters, has chosen to undermine the very institutions that protect democracy. His allegations are not built on facts, but on frustration. His strategy is not reform, but deflection. And his party is not rising from the ashes — it's disappearing into irrelevance. Mr Rahul Gandhi needs to be told that "Democracy doesn't fail when you lose; it fails when you refuse to accept that you lost." India deserves better than these blame games, and the Constitutional Institutions deserve more respect than one man's tantrums.







# ప్రపంచకప్ విజయం.. తండ్రికి ఉద్యోగం!



మహిళల వన్డే ప్రపంచకప్‌లో భారత్ విశ్వవిజేతగా నిలిచింది. దశాబ్దాల కలను సాకారం చేసుకుంది. ఈ విజయంతో భారత మహిళా క్రికెటర్లపై ప్రశంసల జల్లుతో పాటు భారీ నజరానా కురుస్తోంది. తెలుగు తేజం శ్రీ చరణికి అయితే రూ.2.5 కోట్ల భారీ క్యాష్ ప్రైజ్‌తో పాటు 1000 గజాల నివాస స్థలం, గ్రూప్-1 ఉద్యోగం దక్కింది. ప్రపంచ వేదికలపై విజయం సాధించినప్పుడు అందులో భాగమైన క్రీడాకారులకు ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు ఉద్యోగాలు ఇవ్వడం సర్వసాధారణమే. కానీ టీమిండియా పేసర్ క్రాంతి గౌడ్ విజయంతో ఆమె తండ్రి మున్నా సింగ్‌కు ఉద్యోగం దక్కింది.ప్రస్తుతం ఈ వ్యవహారం నెట్టింట వైరల్‌గా మారింది. వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత మహిళల జట్టులో క్రాంతి గౌడ్ ప్రధాన పేసర్. మధ్యప్రదేశ్‌కు చెందిన క్రాంతి గౌడ్‌ను ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఆమె తల్లిదండ్రుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బర్తరఫ్ అయిన క్రాంతి తండ్రి మున్నాసింగ్ గౌడ్‌ను పోలీసుగా పునర్నియమిస్తామని మోహన్ యాదవ్ హామీ ఇచ్చారు. ఈ ప్రకటనతో క్రాంతి సంతోషానికి హద్దే లేకుండా పోయింది. సీఎం ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన క్రాంతి.. కుటుంబ గౌరవాన్ని కాపాడినందుకు సంతోషంగా ఉందని చెప్పింది.2012లో ఎన్నికల విధులు నిర్వర్తించడంలో చేసిన ఒక పొరపాటు కారణంగా కానిస్టేబుల్ మున్నా సింగ్ గౌడ్‌పై వేటు పడింది. అయితే అతను ఏం తప్పిదం చేశాడనే విషయంపై క్లారిటీ లేదు. ప్రభుత్వ ఉద్యోగం కోల్పోవడం వల్ల క్రాంతి గౌడ్ కుటుంబం ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడింది. కొన్నిసార్లు తిండికి కూడా చాలా కష్టంగా ఉండేదని క్రాంతి పలు ఇంటర్వ్యూలో ఆవేదన వ్యక్తం చేసింది. అయినా క్రికెటర్‌గా కెరీర్‌ను కొనసాగించిన ఆమె భారత జట్టులో చోటు సంపాదించి..కుటుంబానికి అండగా నిలిచింది. తండ్రిని తిరిగి పోలీసుగా చూసుకోవాలనుకున్నానని, గౌరవంగా రిటైర్ కావాలని కోరుకున్నానని కూడా ఆమె చెప్పుకొచ్చింది. తాజా విజయంతో ఆమె కోరిక నెరవేరింది.రైట్ ఆర్మ్ మీడియం-ఫాస్ట్ బౌలర్ అయిన క్రాంతి గౌడ్.. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో 8 మ్యాచ్‌లు ఆడి 9 వికెట్లు తీసింది. ముఖ్యంగా కొత్త బంతితో ప్రత్యర్థి బ్యాటర్లను బెంబేలెత్తించింది. పాకిస్థాన్‌తో జరిగిన గ్రూప్ మ్యాచ్‌లో క్రాంతి గౌడ్(3/20) మూడు వికెట్లు పడగొట్టి భారత విజయంలో కీలక పాత్ర పోషించింది. ఈ ప్రదర్శనతో ఆమె ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును కూడా గెలుచుకుంది. న్యూజిలాండ్‌పై తప్పక గెలవాల్సిన ఈ మ్యాచ్‌లో కూడా ఆమె 2 వికెట్లు పడగొట్టింది. ఆస్ట్రేలియాతో సెమీఫైనల్లో డేంజరస్ బ్యాటర్ అలీస్సా హీలీని త్వరగా పెవిలియన్ చేర్చింది.

# భారత్ చేతిలో ఓడినా ఛాంపియన్ పాక్!

హాంగ్‌కాంగ్ సిక్సెస్ టోర్నమెంట్‌లో పాకిస్తాన్ జట్టు చారిత్రక విజయాన్ని నమోదు చేసింది. ఫైనల్లో పటిష్టమైన కువైట్ జట్టును ఓడించి ఈ ఫార్మాట్లో ఆరోసారి టైటిల్‌ను గెలుచుకుని అత్యధిక టైటిళ్లు సాధించిన జట్టుగా అగ్రస్థానంలో నిలిచింది. టోర్నమెంట్‌లో భారత్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో ఓడిపోయినప్పటికీ.. పాకిస్తాన్ పుంజుకుని తన ఆధిపత్యాన్ని నిరూపించుకుంది.పాకిస్తాన్ విజయానికి ప్రధాన కారణం వారి కెప్టెన్ అబ్బాస్ అఫ్రిది మెరుపు ఇన్నింగ్సే కారణం. టోర్నమెంట్ అంతటా విధ్వంసం సృష్టించిన అఫ్రిది, బ్యాటింగ్‌లో అత్యంత వేగంగా పరుగులు సాధించాడు. కువైట్‌పై జరిగిన ఫైనల్‌లో అఫ్రిది కేవలం 11 బంతుల్లో 52 పరుగుల ఇన్నింగ్స్ ఆడి జట్టు భారీ స్కోరు 135/3కి పునాది వేశాడు. అంతకుముందు భారత్‌తో జరిగిన మ్యాచ్‌లోనూ అఫ్రిది కేవలం 12 బంతుల్లోనే అర్ధ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లు అతను హాంగ్‌కాంగ్ సిక్సెస్ ఫార్మాట్‌కు ఎంత సరిగ్గా సరిపోతాడో నిరూపించాయి. అబ్దుల్ సమద్ 42 (13) వంటి ఇతర ఆటగాళ్లు కూడా రాణించడంతో పాకిస్తాన్ స్థిరమైన, విధ్వంసకర బ్యాటింగ్‌ను ప్రదర్శించగలిగింది.టోర్నమెంట్‌లో అరంగేట్రం చేసిన కువైట్ జట్టు ప్రయాణం ప్రత్యేకంగా నిలిచింది. ప్రపంచంలోని బలమైన జట్లతో పోటీ పడి, తమ తొలి సీజన్‌లోనే నేరుగా ఫైనల్‌కు చేరుకోవడం కువైట్‌కు పెద్ద విజయం.ఫైనల్‌లో లక్ష్య ఛేదనలో అద్నాన్ ఇద్రిస్ మొదటి ఓవర్‌లోనే 5 సిక్సర్లతో 30 పరుగులు సాధించడం కువైట్ జట్టు ఆడిన ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తుంది. అయితే పాకిస్తాన్ అనుభవపూర్వక బౌలింగ్ కారణంగా కువైట్ 92/6కే పరిమితమైంది.ఈ టోర్నమెంట్‌లో భారత జట్టు ప్రయాణం ఉత్కంఠగా సాగినా టైటిల్ గెలవకుండానే ముగిసింది. భారత జట్టు చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్‌ను ఓడించడం అభిమానులకు గొప్ప ఆనందాన్ని ఇచ్చింది.పాకిస్తాన్‌ను ఓడించినప్పటికీ, భారత జట్టు కీలకమైన నాకౌట్ దశలలో తమ ఫామ్‌ను కోల్పోయి టోర్నమెంట్ నుండి నిష్క్రమించింది. ఈ టోర్నమెంట్‌లో భారత్ ఆశించిన ఫలితాలను సాధించలేకపోయినా యువ ఆటగాళ్లకు మంచి అనుభవాన్ని ఇచ్చింది.

# పెద్ది మొదలు పెట్టాడు.. ప్యారడైజ్ ఎక్కడ..?



స్టార్ సినిమాలు ఈమధ్య మొదలు పెట్టే టైం లోనే రిలీజ్ డేట్ ని కూడా ఫిక్స్ చేసుకుంటున్నాయి. అఫ్కోర్స్ అలా చెప్పిన డేట్ కి ఎన్ని సినిమాలు వస్తున్నాయి అన్నది చెప్పడం కష్టం అవుతుంది. కానీ కొన్ని సినిమాలు రిలీజ్ టార్గెట్ తో కచ్చితమైన షెడ్యూల్స్ వేసుకుని వస్తున్నాయి. నెక్స్ట్ ఇయర్ రిలీజ్ కాబోతున్న రెండు సినిమాలు ఒకే డేట్ ని రిలీజ్ లాక్ చేసుకున్నాయి. అందులో ఒకటి గ్లోబల్ స్టార్ రాం చరణ్ పెద్ది ఉండగా రెండోది న్యాచురల్ స్టార్ నాని నటిస్తున్న ది ప్యారడైజ్ ఉంది.ఈ రెండు సినిమాలు కూడా దేనికదే ప్రత్యేకంగా రాబోతున్నాయి. పెద్ది సినిమా బుచ్చి బాబు డైరెక్షన్ లో వస్తుంది. మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ సినిమాలో జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. ఈ సినిమాకు రెహమాన్ మ్యూజిక్ కూడా యాడెడ్ అడ్వాంటేజ్ అవుతుంది. పెద్ది నుంచి ఆలెడీ ఫస్ట్ షాట్ రాగా రెండో అప్డేట్ గా ఏకంగా వీడియో సాంగ్ తోనే సర్ ప్రైజ్ చేశారు మేకర్స్.ఈ సినిమాను 2026 మార్చి 28న రిలీజ్ లాక్ చేశారు. ఐతే అదే డేట్ న రిలీజ్ ఫిక్స్ చేసుకున్న నాని ది ప్యారడైజ్ నుంచి మాత్రం ఇంకా అప్డేట్స్ రాలేదు. ది ప్యారడైజ్ ఎనౌన్స్ మెంట్ తోనే ఒక స్టేట్మెట్ రిలీజ్ చేశారు. అది వారెవా అనిపించగా నెక్స్ట్ నాని క్యారెక్టర్ ని రివీల్ చేస్తూ ఒక టీజర్ వదిలారు. విలన్ గా మోహన్ బాబు టీజర్ ఒకటి వచ్చింది. ఐతే ప్యారడైజ్ హీరోయిన్ విషయంలో సస్పెన్స్ కొనసాగుతూనే ఉంది. నాని, శ్రీకాంత్ ఓదెల ఈసారి దసరా కాదు అంతకు మించి బ్లాస్ట్ చేసేలా ఉన్నారు.ఐతే పెద్ది నుంచి ఆల్రెడీ సాంగ్ వచ్చి సూపర్ హిట్ కాగా అదే రోజు రిలీజ్ అవబోతున్న నాని ది ప్యారడైజ్ అప్డేట్ లేట్ అవుతుంది. నాని సినిమాల ప్రమోషన్స్ లో కూడా తన ప్లానింగ్ ప్రత్యేకంగా ఉంటుంది. మరి నాని అండ్ టీం ఎలా ప్లాన్ చేస్తున్నారో కానీ పోటీగా వస్తున్న పెద్ది దూకుడు పెంచాడు.. ది ప్యారడైజ్ కి సంబంధించిన అప్డేట్స్ కూడా ఒకదాని తర్వాత ఒకటి ఇస్తేనే బాగుంటుందని అనుకుంటున్నారు. మరి అది ఎలా చేస్తారన్నది చూడాలి.చరణ్, నాని సినిమాల మధ్య ఇంట్రెస్టింగ్ ఫైట్ జరగబోతుంది. ఐతే రెండు సినిమాలు బాగుంటే రెండు కూడా బ్లాక్ బస్టర్ చేయడంలో ఆడియన్స్ వెనకాడరని చెప్పొచ్చు. ఐతే పెద్ది సినిమా ముందే సాంగ్స్ తో ఆడియన్స్ లో బజ్ క్రియేట్ చేస్తుంది. ఒకవేళ నాని మార్చి నుంచి రిలీజ్ డేట్ వాయిదా వేసే ఆలోచనలో ఉన్నాడా.. అందుకే సినిమా ప్రమోషన్స్ మొదలు పెట్టలేదా అన్న డిస్కషన్స్ కూడా జరుగుతున్నాయి.

# సందీప్ తో విజయ్ కొడుకు ‘సిగ్మా’.. ఏదో గట్టిగానే ప్లాన్ చేశారు



కోలీవుడ్ ‘దళపతి’ విజయ్ కొడుకు జేసన్ సంజయ్ డైరెక్టర్‌గా ఎంట్రీ ఇస్తున్నాడన్న న్యూస్ వచ్చినప్పటి నుంచి కోలీవుడ్, టాలీవుడ్‌లో ఫుల్ బజ్ నడుస్తోంది. ఆ స్టార్ కిడ్ తన డెబ్యూ మూవీ కోసం ఎవరిని హీరోగా తీసుకుంటాడా అని ఫ్యాన్స్ ఈగర్‌గా వెయిట్ చేశారు. ఫైనల్‌గా, జేసన్ తన మొదటి సినిమా కోసం టాలెంటెడ్ యాక్టర్ సందీప్ కిషన్‌ను లాక్ చేసి సర్ ప్రైజ్ ఇచ్చాడు. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌ను ఏకంగా లైకా ప్రొడక్షన్స్ నిర్మిస్తుండటంతో, అంచనాలు డబుల్ అయ్యాయి.లేటెస్ట్ గా, ఈ మల్టీ లింగ్వల్ యాక్షన్ అడ్వెంచర్‌కు పవర్‌ఫుల్ టైటిల్‌ను ఫిక్స్ చేశారు. ఆ టైటిలే.. ‘సిగ్మా’. ఈరోజు రిలీజ్ చేసిన ‘సిగ్మా’ ఫస్ట్ లుక్ పోస్టర్ చూస్తేనే సినిమా వైబ్ ఏంటో క్లియర్‌గా అర్థమవుతోంది. డబ్బు కట్టలు, గోల్డ్ బార్లు, ఏనుగు దంతాలు.. ఇలా కోట్ల విలువైన నిధి కుప్పపై సందీప్ కిషన్ చాలా రఫ్ అండ్ రగ్గడ్ లుక్‌లో, ఫైట్‌కు రెడీ అన్నట్టు కూర్చున్నాడు. అతని బాడీ లాంగ్వేజ్, ఇంటెన్స్ లుక్ చూస్తుంటే ఇది పక్కా హై యాక్షన్ ఫీస్ట్ సినిమా అని అర్థమవుతుంది.ఇంత పెద్ద నిధి కోసం సందీప్ చేస్తున్న వేట ఎలా ఉంటుందనేది పోస్టర్‌తోనే ఆసక్తిని పెంచేశారు. ‘సిగ్మా’ అనే టైటిల్ పెట్టడానికి కూడా మేకర్స్ ఒక సాలిడ్ రీజన్ ఇచ్చారు. ఈ టైటిల్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ ట్రెండింగ్‌లో ఉంది. “సిగ్మా” అంటే ఒక ఫియర్‌లెస్ తోడేలు. అంటే, ఎవరితో సంబంధం లేకుండా, ఒక అండర్‌డాగ్‌లా వచ్చి, తన ఓన్ రూల్స్‌తో, భారీ టార్గెట్లను రీచ్ అయ్యే క్యారెక్టర్ అన్నమాట.ఈ కాన్సెప్ట్ యూత్‌కు గట్టిగా కనెక్ట్ అయ్యేలా ఉంది. జేసన్ సంజయ్ మొదటి సినిమానే అయినా, టెక్నికల్‌గా చాలా స్ట్రాంగ్‌గా ప్లాన్ చేశారు. ఈ యాక్షన్ అడ్వెంచర్‌కు మ్యూజిక్ డైరెక్టర్‌గా సెన్సేషనల్ కంపోజర్ థమన్‌ను తీసుకున్నారు. హెయిస్ట్ థ్రిల్లర్లకు థమన్ ఇచ్చే బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఏ రేంజ్‌లో ఉంటుందో తెలిసిందే. లైకా ప్రొడక్షన్స్ నిర్మాణంలో వస్తున్న ఈ సినిమాను తెలుగు, తమిళ భాషల్లో ఒకేసారి భారీగా రిలీజ్ చేయనున్నారు.సినిమా షూటింగ్ కూడా ఆల్మోస్ట్ ఫైనల్ స్టేజ్‌కు వచ్చేసింది. కేవలం 65 రోజుల్లోనే 95% షూటింగ్ కంప్లీట్ చేశారట. ఇక కేవలం ఒక్క సాంగ్ మాత్రమే బ్యాలెన్స్ ఉంది. పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా ఫుల్ స్పీడ్‌లో జరుగుతున్నాయి. సందీప్ కిషన్ సరసన ‘జాతిరత్నాలు’ బ్యూటీ ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటిస్తోంది. వీరితో పాటు రాజు సుందరం, సంపత్ రాజ్ కీ రోల్స్ చేస్తున్నారు. అంతేకాదు, సినిమాలో చాలా ఎగ్జయిటింగ్ క్యామియోలు కూడా ఉన్నాయని చెప్పి, మేకర్స్ మరింత హైప్ క్రియేట్ చేశారు.

# ఒక్కప్పుడు లవర్.. ఇప్పుడు బాక్స్ ఆఫీస్ పోటీ.. నెగ్గేదెవరు?




సాధారణంగా హీరోల మధ్య బాక్సాఫీస్ వద్ద పోటీ ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ పోటీ ఒక హీరో, హీరోయిన్ మధ్య పోటీ నెలకొనడం కాస్త ఆసక్తికరంగా మారింది. ఒకప్పుడు ఇద్దరు ఒకే సినిమాలో ప్రేమికులుగా నటించి అందరినీ ఆకట్టుకున్నారు. అయితే ఆ ఇద్దరే ఇప్పుడు సక్సెస్ కోసం ఆరాటపడడమే కాకుండా బాక్సాఫీస్ వద్ద పోటీకి దిగుతున్నారు. ఇద్దరు ఒకేరోజు విడుదలకు తమ సినిమాలను సిద్ధం చేస్తూ.. గట్టిగా పోటీ పడనున్నారు. మరి ఆ ఇద్దరు ఎవరు? వారు నటిస్తున్న చిత్రాలు ఏమిటి? ఏ చిత్రంపై ఎంత హైప్ ఉంది అనే విషయాలు ఇప్పుడు చూద్దాం.అసలు విషయంలోకి వెళ్తే.. 2016లో కిషోర్ తిరుమల దర్శకత్వంలో స్రవంతి రవి కిషోర్ నిర్మించిన చిత్రం ‘నేను శైలజ’. ఇందులో రామ్ పోతినేని, కీర్తి సురేష్ జంటగా నటించారు. ఈ చిత్రం కీర్తి సురేష్ కి తొలి తెలుగు చిత్రం కావడం గమనార్హం. ఇందులో ప్రేమికులుగా కనిపించి అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. అలాంటి ఈ ఇద్దరు ఇప్పుడు నవంబర్ 28న బాక్సాఫీస్ వద్ద పోటీ పడబోతున్నారు.అసలు విషయంలోకి వెళ్తే.. గత కొంతకాలంగా రెడ్ , ది వారియర్, డబుల్ ఇస్మార్ట్ అంటూ వరుసగా డిజాస్టర్ లను చవి చూసిన రామ్ పోతినేని.. తాజాగా సక్సెస్ కోసం ఎదురుచూస్తున్నారు. అందులో భాగంగానే ఆయన నటిస్తున్న తాజా చిత్రం ‘ఆంధ్ర కింగ్ తాలూకా’. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, యలమంచిలి రవిశంకర్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి పి మహేష్ బాబు దర్శకత్వం వహిస్తున్నారు. ఇందులో మిస్టర్ బచ్చన్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్గా నటిస్తోంది. ఇప్పటికే ఈ సినిమా నుండి మూడు పాటలు విడుదల చేయగా.. మూడు పాటలు కూడా సినిమాపై అంచనాలు పెంచేసాయి. ఈ సినిమా నవంబర్ 28న థియేటర్లలోకి రాబోతోంది.ఇదిలా ఉండగా మరొకవైపు మహానటి కీర్తి సురేష్ చివరిగా సుహాస్ తో కలిసి ‘ఉప్పుకప్పురంబు’ అనే సినిమా చేసి ఈ చిత్రాన్ని నేరుగా ఓటీటీలో రిలీజ్ చేసింది. ఇప్పుడు లేడీ ఓరియంటెడ్ మూవీ ‘రివాల్వర్ రీటా’ తో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఎప్పుడో విడుదల కావాల్సిన ఈ సినిమా పలు కారణాలవల్ల వాయిదా పడుతూ వచ్చి నవంబర్ 28న విడుదలకు సిద్ధమవుతోంది. ఈ మేరకు చిత్ర బృందం అఫీషియల్ అనౌన్స్మెంట్ తో పాటు పోస్టర్ కూడా రిలీజ్ చేసింది. లేడీ డాన్ గెటప్ లో కీర్తి సురేష్ నటిస్తుండగా.. జే.కే.చంద్రు దర్శకత్వం వహిస్తున్నారు. ఫ్యాషన్స్ స్టూడియోస్, ది రూట్ బ్యానర్స్ పై సుధన్ సుందరం, జగదీష్ పళనిస్వామి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో రాధికా శరత్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నారు. మరి భారీ అంచనాల మధ్య బాక్సాఫీస్ వద్ద పోటీ పడబోతున్న రామ్, కీర్తి సురేష్.. ఇద్దరిలో ఎవరు బాక్సాఫీస్ వద్ద నెగ్గుతారో చూడాలి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM